ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 29-04- 2026 | సంపుటి: 17, సంచిక: 27, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

# నయా పోలీస్ బాస్

## ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్.. రేపు శివధర్‌రెడ్డి పదవీ విరమణ అనంతరం.. డీజీపీగా ఆనంద్ బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్, ఏప్రిల్ 28 (ప్రజాకలం) : రాష్ట్ర నూతన డీజీపీగా 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. యూపీఎస్సీ ఎంప్యానెల్ నివేదిక ప్రకారం సీవీ ఆనంద్‌ను పూర్తి స్థాయి డీజీపీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి గురువారం పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరిస్తారు. వాస్తవానికి శివధర్ రెడ్డిని డీజీపీగా నియమించడం యూపీఎస్సీ నియామక ప్రక్రియకు వ్యతిరేకంగా జరిగిందని కొందరు సుప్రీంకోర్టులో కేసు వేయడంతో యూపీఎస్సీ నియమాల ప్రకారం జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్ర భుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్‌ల పేర్లతో కూడిన జాబితాను పంపించగా.. సీవీ ఆనంద్, వినాయక్‌ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రాల పేర్లను షార్ట్ లిస్టు చేసి యూపీఎస్సీ ప్రభుత్వానికి తిరిగి పంపింది. వీరిలో ఆనంద్‌ను ప్రభుత్వం ఎంపిక చేసింది.

**హైదరాబాద్‌లో విద్యాభ్యాసం**

22 ఏళ్ల వయస్సులోనే ఐపీఎస్ సాధించిన సీవీ ఆనంద్ పక్కా హైదరాబాదీ. ఆయన తండ్రి చామ దామోదర్‌రెడ్డి, తల్లి యశోదాదేవి రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం కుంట్లూరు గ్రామానికి చెందినవారు. వారు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. పాతబస్తీ లోని జజ్జిఖానా మెటర్నిటీ ఆస్పత్రిలో 1968 జూన్ 5వ తేదీన ఆనంద్ జన్మించారు. దామోదర్‌రెడ్డి అటవీశాఖలో ఫారెస్టు రేంజర్‌గా పని చేస్తూ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టుగా పదవీ విరమణ చేశారు.

సీవీ ఆనంద్ విద్యాభ్యాస మంతా హైదరాబాద్‌లోనే కొనసాగింది. విద్యారణ్య హైస్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివారు. క్రీడల్లోనూ రాణించారు. హైదరాబాద్ అండర్ 19 క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి 1986లో ఇంగ్లాండ్ పర్యటనలో పాల్గొన్నారు.

నిజాం కాలేజీలో బీఏ, ఉస్మానియాలో ఎంఏ (ఎకనామిక్స్) పూర్తి చేశారు. రంజీ ట్రోఫీలో అవకాశం రాకపోవటం తో, 1990లో సివిల్ సర్వీసెస్ మీద దృష్టి పెట్టారు.

తరువాయి 2వ పేజీలో...

# ఆధునిక పోలీసింగ్

## మీర్‌ఖాన్‌పేటలో పోలీస్ కమిషనరేట్ భవనానికి శంకుస్థాపన
## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం

- ఫ్యూచర్ సిటీలో ఆధునిక పోలీసింగ్‌కు నాంది
- సాంకేతికత ఆధారిత భద్రతా వ్యవస్థలపై దృష్టి
- వేగవంతమైన సేవలందించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి
- ప్రజలకు మెరుగైన భద్రత లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు



హైదరాబాద్, ఏప్రిల్ 28 (ప్రజాకలం) : ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలోని ఆదర్శ నగరాలతో పోటీపడేలా నిర్మిస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులందరూ ఈ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఇదే సందర్భంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ భవనం, అక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను రిమోట్ పద్ధతిలో ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఏ నగరానికీ లేని సదుపాయాలు, మౌలిక వసతులు హైదరాబాద్‌కు ఉన్నాయని దీంతో ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీని సింగపూర్, టోక్యో, న్యూయార్క్‌ల్లా అద్భుతమైన నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు ఫార్చ్యూన్-500 కంపెనీలు భారీ పెట్టుబడులతో ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మేడ్చల్ లేదా పటాన్‌చెరు వైపు కట్టాలని కూడా కొందరు కోరారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఈ ప్రాంతం మీదుగానే తాను తన ఊరికి వెళ్తానని, అందుకే ఇక్కడే ఫ్యూచర్ సిటీని ఎంపిక చేశానని తెలిపారు. గత ప్రభుత్వం ఇక్కడ కాలుష్య కారక పరిశ్రమలు పెట్టేందుకు నిర్ణయించిందని, ప్రజల జీవితాల్లో చీకట్లు ఉండకూడదనే ఉద్దేశంతో అద్భుత నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. పడనోళ్లు, నచ్చనోళ్లు కడుపు నొప్పితో ఎద్దేవా మాటలు మాట్లాడుతున్నారని సీఎం చెప్పారు. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి.. నేను చేసుకుంటూనే పోతానే ఉంటా అని విపక్షాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారం పోయిందని కేసీఆర్ కుటుంబం పెట్టే పెడబొబ్బలు తన చెవులో సంగీతం వినిపించినట్లు ఉంటుందని చెప్పారు. ఇంకో 10, 20 ఏళ్లు రాష్ట్రాన్ని దోచుకుందామని కలలు కన్నారని, అర్థంతరంగా రైతు బిడ్డ వచ్చి గుంజుకుపోయాడనే బాధ కేసీఆర్ కుటుంబంలో ఎక్కువైందని వ్యాఖ్యానించారు. లోక కళ్యాణం కోసం ఎవరైనా యాగాలు చేస్తుంటే శుక్రాచార్యుడు మారీచుడు, సుబాహుడనే రాక్షసులను ఊరి మీదకు వదిలి యాగాల్లో రక్తం, మాంసాలు వేయించి అడ్డుకునే వాడని వ్యాఖ్యానించారు. ఫామ్‌హౌస్‌లో ఉన్న శుక్రాచార్యుడు ఇద్దరిని జనంలోకి వదిలాడని కేటీఆర్, హరీశ్‌లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

తరువాయి 2వ పేజీలో...

## అంతర్జాతీయ ప్రమాణాలతో అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి



- జాతీయ స్థాయి పోటీలకు ట్రాక్‌ను సిద్ధం చేయాలి
- ఖమ్మం అథ్లెట్ల చిరకాల స్వప్నం సాకారం దిశగా పనులు వేగవంతం
- నాణ్యతలో రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- సర్దార్ పటేల్ స్టేడియంలో ట్రాక్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, ఏప్రిల్-28(ప్రజా కలం న్యూస్ ) అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణంలో ఉన్న అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులను త్వరితగతిన పూర్తి చేసి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

మంగళవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మాణంలో ఉన్న 400 మీటర్ల అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా సింథటిక్ ట్రాక్‌ను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో క్రీడా వసతులను మెరుగు పరచడం ద్వారా జాతీయ స్థాయి పోటీలను నిర్వహించే స్థాయికి తీసుకెళ్లాలని, దీని ద్వారా స్థానిక అథ్లెట్లకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఖమ్మం అథ్లెట్ల చిరకాల స్వప్నమైన సింథటిక్ ట్రాక్ నిర్మాణం త్వరలోనే పూర్తి కావాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రివర్యులు ఖమ్మం నగరం 18వ డివిజన్ లో పర్యటించి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, శ్రీ రామ్ హిల్స్ లో కోటి 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ అధికారులు, జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్‌రెడ్డికి బెయిల్




హైదరాబాద్, ఏప్రిల్ 28 (ప్రజాకలం) : ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ మంగళవారం హైకోర్టు తీర్పు వెలువరించింది. గత నెల 15న డ్రగ్స్ కేసులో రోహిత్‌రెడ్డితో పాటు అతని సోదరుడు రితేష్‌రెడ్డి, ఢిల్లీకి చెందిన నమిత్ శర్మను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గతంలో వీరు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా రాజేంద్రనగర్ కోర్టు తిరస్కరించింది. దీంతో రోహిత్‌రెడ్డి హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. గతంలో ఓ సారి తిరస్కరణకు గురైంది. తాజాగా మంగళవారం మరో సారి ఆ పిటిషన్ విచారణకు రాగా.. జస్టిస్ కె.సుజన విచారణ చేపట్టారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. పలు షరతులతో పిటిషనర్‌కు బెయిల్ మంజూరు చేసింది. రూ.25వేల వ్యక్తిగత బాండ్‌తోపాటు అంతే మొత్తానికి మరో రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అభియోగపత్రం దాఖలు చేసే దాకా లేదంటే 8వారాలపాటు ప్రతి బుధవారం ఉదయం 9 నుంచి 5 గంటల మధ్య సంబం ధిత ఎస్‌హెచ్‌వో ఎదుట హాజరుకావాలని, అవసరమైనప్పుడు విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. పాస్‌పోర్టును స్వాధీనం చేయాలని, కింది కోర్టు అనుమతి లేకుండా కోర్టు పరిధిని దాటి వెళ్లకూడదని సూచించింది. సాక్షులను ప్రభావితం చేయడం, ప్రలోభపెట్టడం, విచారణలో జోక్యం చేసుకోవడం వంటివి చేయరాదని షరతులు విధించింది. కాగా, ఈ కేసులో రోహిత్‌రెడ్డికి మాత్రమే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రోహిత్‌రెడ్డి సోదరుడు రితేష్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై బుధవారం రాజేంద్రనగర్ కోర్టులో వాదనలు కొనసాగనున్నాయి. నమిత్‌శర్మ బెయిల్ పిటిషన్‌పై శనివారం హైకోర్టులో వాదనలు వినిపించనున్నట్లు పోలీసులు తెలిపారు.

## భానుడి భగభగలు

- నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో అత్యధికంగా 45.9 డిగ్రీల ఉష్ణోగ్రత 2

## కలం కౌంటర్





# మన జనాభా లెక్కలు మన అభివృద్ధి

गृह मंत्रालय भारत सरकार

(జనాభా లెక్కలు 2027 మొదటి దశ)

స్వీయ గణన (SE) పై సాధారణ ప్రశ్నలు మరియు వాటి సమాధానాలు (భాగం-2)

## స్వీయ గణన అంటే ఏమిటి?

స్వీయ గణన అనేది ఒక ఆన్‌లైన్ ప్రక్రియ. దీనిలో మీరు గణన అధికారి కోసం వేచి ఉండకుండా, SE పోర్టల్ (se.census.gov.in)లో మీ కుటుంబ వివరాలను మీరే స్వయంగా పూరించి దాఖలు చేయాలి.



**స్వీయ గణన వలన ప్రయోజనాలు ఏమిటి?**
- వివరాలను సౌకర్యవంతంగా పూరించండి
- గోప్యతకు హామీ
- జనాభా గణన ప్రక్రియను వేగవంతం మరియు సమర్థవంతంగా చేస్తుంది

**స్వీయ గణన పోర్టల్‌లోకి ఎలా లాగిన్ అవ్వాలి?**
- రాష్ట్రం/UT ఎంచుకోండి
- కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్ (ఆప్షనల్) నమోదు చేయండి
- OTP ద్వారా ధృవీకరించండి
- స్వీయ-గణనను ప్రారంభించండి

**మీ ఇంటి సరైన స్థానాన్ని ఎలా గుర్తించాలి?**
- జిల్లా/పిన్ కోడ్‌ని ఎంచుకోండి
- ప్రాంతం/ల్యాండ్‌మార్క్‌ని నమోదు చేయండి
- మ్యాప్‌పై జూమ్ చేసి, మీ ఇంటికి సమీపంలోని ప్రదేశాన్ని గుర్తించండి (ఖచ్చితమైన చిరునామా కనిపించకపోయినా చింతించకండి)
- సరైన ప్రదేశాన్ని గుర్తించడం అవసరం

**నేను నా సమాచారాన్ని తర్వాత సవరించవచ్చా?**
- అవును, రాష్ట్రం/UT SE కాలవ్యవధిలో తుది దాఖలుకు ముందు మీరు సవరించవచ్చును.
- తుది దాఖలు తర్వాత ఎన్యుమరేటర్ సందర్శన సమయంలో మార్పులు చేయవచ్చును.

**SE పోర్టల్‌ను భారతదేశం వెలుపల నుండి యాక్సెస్ చేయవచ్చా?**
లేదు, ఈ సౌకర్యం భారతదేశ భౌగోళిక సరిహద్దుల్లో మాత్రమే అందుబాటులో ఉంది.

**దాఖలు చేసిన తర్వాత లోపం కనుగొనబడితే ఏమి చేయాలి?**
గణన అధికారి మీ ఇంటికి వచ్చినప్పుడు సవరణ చేయవచ్చు.

**నేను ఫారమ్‌ను సేవ్ చేసి తర్వాత పూర్తి చేయవచ్చా?**
అవును, మీరు ప్రోగ్రెస్‌ను సేవ్ చేసుకొని, నిర్దేశించిన సమయంలోగా ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు.

CBC 19108/13/0044/2627

టోల్ ఫ్రీ - 1855

మన బాధ్యతను నెరవేరుద్దాం, జనగణనలో పాల్గొందాం
CensusIndia2027

# ఆధునిక పోలీసింగ్

మొదటి పేజీ తరువాయి...

**రైతులకు న్యాయం చేస్తాం**

ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగంగా నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని చెప్పారు. మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతులు సహకరిస్తే ప్రపంచంలోనే అద్భుతమైన నగర నిర్మాణానికి వేగంగా అడుగులు పడతాయని చెప్పారు. న్యాయపరమైన వివాదాలకు వెళ్లొద్దని రైతులను కోరారు. రైతులకు మర్యాద ఇచ్చి గౌరవించాలని అధికారులకు చెప్పారు. సమస్య తెగని పరిస్థితి వస్తే తన దృష్టికి తేవాలని ఆదేశించారు. భూసేకరణలో నాడు దేవేందర్‌గౌడ్ చొరవవల్లే రంగారెడ్డి జిల్లాకు ఇన్ని ప్రాజెక్టులు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. ఏనాటికైనా భూమి ప్రభుత్వపరం అవుతుందని, భూసేకరణ వాయిదా వేయడం వల్ల రైతులే నష్టపోతారని చెప్పారు. పరిహారం తీసుకుని వేరే ప్రాంతాల్లో భూములు కొంటే రైతులకు ఎలాంటి నష్టం ఉండదని అన్నారు. వాయిదా వేస్తే ఎకరాల్లో కొనాల్సిన వాళ్లు గజాల్లో కూడా కొనలేని స్థితి ఎదురవుతుందని హితవు చెప్పారు. ఫ్యూచర్ సిటీ ప్రకటనకు ముందు ఇక్కడ ఎకరా రూ.3 కోట్లు ఉంటే ఇపుడు రూ.6 కోట్లకు చేరిందని ప్రస్తావించారు. తమ గ్రామాలను కూడా ఫ్యూచర్ సిటీలో కలపాలని కొంతమంది అడుగుతున్నారని, గ్రామసభలు నిర్వహించి తీర్మానం చేయిస్తే సిద్ధమని స్థానిక నేతలకు చెప్పారు.

**రక్షణ ఎగుమతులు రెట్టింపు**

హైదరాబాద్ రక్షణ ఉత్పత్తుల కేంద్రంగా మారిందని సీఎం అన్నారు. రఫేల్ యుద్ధ విమానాల సర్వీసు సెంటర్ ఫ్రాన్స్‌లో మాత్రమే ఉండేదని, ఇప్పుడు హైదరాబాద్‌కు వచ్చిందని సీఎం ప్రస్తావించారు. గత రెండేళ్లలో రక్షణ ఎగుమతులు రెండింతలు పెరిగాయని చెప్పారు. ఈ ఏడాది రూ.7,500 కోట్ల ఎగుమతులు జరిగాయని వెల్లడించారు.

**జూన్ 2 లోగా ఎఫ్‌సీడీసీ కార్యాలయం ప్రారంభం**

ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని జూన్ 2లోగా ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇక్కడి నుంచే సమీక్షలు నిర్వహించి పెట్టుబడులను ఆహ్వానిస్తామన్నారు. మూసీ తదితర ప్రాజెక్టుల భూసేకరణలో చిన్న చిన్న తప్పిదాలు జరిగాయని ముఖ్యమంత్రి అంగీకరించారు. ఉద్దేశపూర్వకంగా చేసే నిర్ణయాలు కాదన్నారు. పనులు వేగంగా చేసే ప్రయత్నంలో తప్పిదాలని చెప్పారు. వాటిని సరిదిద్దుకుంటామని తెలిపారు. హైటెక్ సిటీ, ఔటర్ రింగురోడ్డు, విమానాశ్రయం... ఇవన్నీ ఊహాచిత్రాలతోనే మొదలయ్యాయని, అవి చూపించిన నేతలను అవహేళన చేశారని రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అవన్నీ మనముందు సాక్షాత్కరించాయని చెప్పారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు.

**శంషాబాద్‌లో బుల్లెట్ రైళ్ల హబ్**

శంషాబాద్‌లో బుల్లెట్ రైల్ హబ్ వస్తోందని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద బస్ టర్మినల్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఎయిర్‌పోర్టుకు అనుసంధానంగా మెట్రోరైల్, బుల్లెట్ రైల్ హబ్, బస్ టర్మినల్ ఉంటాయని వెల్లడించారు. దేశంలో 8 హైస్పీడ్ రైళ్లు మంజూరు చేస్తే 3 మన రాష్ట్రానికే వచ్చాయని వివరించారు. ఇవన్నీ వస్తే ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయన్నారు.

# నయా పోలీస్ బాస్

మొదటి పేజీ తరువాయి...

22 ఏళ్ల వయస్సులో తొలి ప్రయత్నంలోనే ఐపీఎస్‌కు ఎంపికయ్యారు.

**నక్సల్ ప్రభావిత జిల్లాల్లో పోస్టింగ్**

వరంగల్ రూరల్ సబ్‌డివిజన్ ఏఎస్పీ, బెల్లంపల్లి అదనపు ఎస్పీ ఆపరేషన్స్, నిజామాబాద్ ఎస్పీగా దాదాపు ఏడేళ్లు నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో సీవీ ఆనంద్ పనిచేస్తూ పలు కీలక ఆపరేషన్లలో పాల్గొన్నారు. రాష్ట్రపతి శౌర్య పతకాన్ని అందుకున్నారు. 2000–2001 మధ్య కృష్ణా జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2001–04 మధ్య కాలంలో హైదరాబాద్ కమిషనరేట్‌లోని ఈస్ట్‌జోన్, సెంట్రల్‌జోన్ల డీసీపీగా పనిచేస్తూ తనదైన ముద్ర వేశారు. హుస్సేన్ సాగర్ వద్ద లేక్ పోలీసింగ్‌ను ప్రారంభించారు. ఇది వందల మంది ప్రాణాలను కాపాడటానికి దోహదపడింది. గణేశ్ నిమజ్జనం సందర్భంగా లారీలకు, క్రేన్లకు నెంబరింగ్, కోడింగ్ విధానాన్ని ఆయనే ప్రారంభించారు. డీఐజీగా పదోన్నతి పొందిన తర్వాత సీవీ ఆనంద్‌ను సీఐడీలోని ఆర్థిక నేరాల విభాగంలో నియమించారు. ఆ సమయంలోనే రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కృషి బ్యాంకు స్కామ్ సూత్రధారి కొనరాజు వెంకటేశ్వరరావును బ్యాంకాక్ నుంచి పట్టుకొచ్చారు. తర్వాత ఏలూరు రేంజ్ డీఐజీగా, విజయవాడ కమిషనర్‌గా ఆనంద్ పని చేశారు. విజయవాడలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపి సంచలనం సృష్టించారు. అనంతరం, ఎక్సైజ్ విభాగంలో డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

**ట్రాఫిక్ కమిషనర్‌గా రోడ్లపై విధులు**

ఐజీగా పదోన్నతి పొందిన తర్వాత హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో అదనపు కమిషనర్‌గా సీవీ ఆనంద్ మూడున్నరేళ్లు సేవలందించారు. ఈ చలాన్, డ్రంక్ డ్రైవింగ్, లేన్ డిసిప్లెన్, ట్రాఫిక్ సిగ్నల్ సింక్రనైజేషన్ తదితర నూతన సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఆనంద్ ట్రాఫిక్ విభాగంలో పనిచేసినంత కాలం ప్రతిరోజు కనీసం మూడు నుంచి నాలుగు గంటలు రోడ్ల మీదనే ఉండేవారు. ట్రాఫిక్ పోలీసుల పరిస్థితి చూసి ఆందోళన చెంది.. వారికి 30శాతం అదనపు భత్యం అవసరమని ప్రభుత్వాన్ని ఒప్పించి సాధించారు. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ కమిషనర్‌గా పనిచేశా రు. భూ వివాదాలపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్ (ఎస్‌ఓపీ) రూపొందించి, అమలు చేయడం ద్వారా పోలీసులను భూ వివాదాలకు దూరం చేశారు. అదనపు డీజీగా పదోన్నతి పొందిన తర్వాత పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా పని చేస్తూ రేషన్ దుకాణాల్లో ఈ–పాస్ విధానాన్ని ప్రవేశపెట్టారు. సీఐఎస్ఎఫ్‌కు డిప్యూటేషన్‌పై వె ళ్లారు. ఎన్ఐఎస్ఏ డైరక్టర్‌గా కొన్నాళ్లు పని చేశా రు. 2021లో హైదరాబాద్ సీపీగా నియమితులయ్యారు. 2024లో కొన్నాళ్లు ఏసీబీ డీజీగా చేశారు. గత ఏడాది సెప్టెంబరులో హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.

**కుటుంబ నేపథ్యం...** నిజాం కాలేజీలో తన సహాధ్యాయి లలితను సీవీ ఆనంద్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. ఒక కుమారుడు వీఎఫ్ఎక్స్ రంగంలో రాణిస్తుంటే మరో కుమారుడు మిలింద్ క్రికెట్ రంగంలో ఉన్నారు. హైదరాబాద్ సీనియర్ టీమ్ కెప్టెన్‌గా మిలింద్ ఉన్నారు. సీవీ ఆనంద్ ఇప్పటికీ క్రీడల్లో ప్రతిభను చూపుతున్నారు. సికింద్రాబాద్ క్లబ్ తరపున 2025–26 సీజన్‌లో ఆయన ఐదు సెంచరీలు చేశారు. టెన్నిస్‌లోనూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు.

# భానుడి భగభగలు

## నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో అత్యధికంగా 45.9 డిగ్రీల ఉష్ణోగ్రత

**హైదరాబాద్, ఏప్రిల్ 28 (ప్రజాకలం) :**

రాష్ట్రంలో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో, నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం కొరట్‌పల్లిలో అత్యధికంగా 45.9 ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా మూడు రోజులుగా 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూర్‌లో 45.8 డిగ్రీలు నమోదైంది. మిగతా జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. పలుచోట్ల 45 డిగ్రీలు కూడా దాటింది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎండ తీవ్రతకు రహదారులపై వాహనాల రద్దీ తగ్గింది. గ్రేటర్ పరిధిలో మరో రెండు రోజుల పాటు సాయంత్రం, రాత్రి సమయంలో ఈదురు గాలులతో అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో వడదెబ్బకు ముగ్గురు మృతిచెందారు. కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ భూక్యా రవి(35), కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం ఇబ్రహీంపేటకు చెందిన తిప్ప నర్సింలు (30), హైదరాబాద్ ఎర్రగడ్డలో ప్యారాలాల్ (45) అనే యాచకుడు వడదెబ్బకు గురై చనిపోయారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం చాకలిగుడిసెలు గ్రామంలో పసుపులేటి మణెమ్మ (50) అనే మహిళ పిడుగుపాటుకు గురై మృతిచెందింది.

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న బి ఆర్ యస్ మాజీ మండల అధ్యక్షులు మేడిశెట్టి రాములు

## గాంధీ భవన్‌లో ఘనంగా చేరిక - ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో ఆహ్వానం

(వరంగల్ /వర్ధన్నపేట) ఏప్రిల్ 28 ప్రజాకలం ప్రతినిధి:
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి, సీనియర్ నాయకుడు మేడిశెట్టి రాములు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజాసేవలో నిమగ్నమై, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందిన రాములు, వర్ధన్నపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల ప్రభావంతో కాంగ్రెస్ వైపు ఆకర్షితులయ్యారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ – అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మేడిశెట్టి రాములు వంటి



అనుభవజ్ఞులైన నాయకులు పార్టీలో చేరడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా నాయకులు పిన్నింటి అనిల్ రావు, జాటోత్ శ్రీనివాస్ నాయక్, కరాటే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మురికి ముప్పు

- సాయి నగర్ మద్దెల చెరువు ప్రక్షాళనకు ఎంపీ ఈటల రాజేందర్ హామీ
- డ్రైనేజీ సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు
- చెరువు వద్ద అసాంఘిక కార్యకలాపాల నివారణకు పోలీసులకు ఫిర్యాదు సూచన
- పెరుగుతున్న నగరానికి అనుగుణంగా పైప్‌లైన్ సామర్థ్య పెంపు అవసరం
- పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు


చంపాపేట్, ఏప్రిల్ 28: చంపాపేట్ డివిజన్‌లోని పలు కాలనీల సమస్యలను పరిశీలించేందుకు ఎంపీ ఈటల రాజేందర్ విస్తృతంగా పర్యటించారు. సాయి నగర్‌లోని మద్దెల చెరువు గతంలో మురికి కూపంగా మారి స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. డ్రైనేజీ నీరు మొత్తం చెరువులో చేరడం వల్ల దుర్వాసనలు, ఈగల సమస్యలు పెరిగి, బోర్లు వేసినా కలుషిత నీరు వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత నేత వంగ మధు చేపట్టిన పైప్‌లైన్ పనులు ఉన్నప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడం మరియు పైప్ సామర్థ్యం తక్కువగా ఉండడం వల్ల సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని ఎంపీ గుర్తించారు. ఈ నేపథ్యంలో చెరువులోకి మురికి నీరు చేరకుండా చర్యలు తీసుకోవడం, అవసరమైతే కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి సామర్థ్యాన్ని పెంచే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



చెరువు పరిసర ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, పోలీసులకు ఫిర్యాదు చేసి పరిస్థితిని నియంత్రిం చాల్సిన అవసరం ఉందన్నారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించేందుకు అధికారులతో మాట్లాడతానని తెలిపారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మౌలిక వసతులు కూడా అదే స్థాయిలో అభివృద్ధి చెందాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. నగరంలో ఎక్కడ చూసినా పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నప్పటికీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామర్థ్యాన్ని పెంచడం అత్యవసరమన్నారు. మెగా ఫంక్షన్ హాల్ సమీపంలో రూ.6 కోట్లతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైనేజీ పనులు సకాలంలో పూర్తి కావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రత్యేక అధికారులను ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలంటూ సూచించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని, పెండింగ్ పనులను పూర్తిచేయడానికి కృషి చేస్తామని ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

# ఇరాన్‌పై ట్రంప్ బాంబ్

## - పతనం అంచున ఉన్నట్లు ట్రంప్ వ్యాఖ్యలు



వాషింగ్టన్, ఏప్రిల్ 28: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇరాన్ ప్రస్తుతం తీవ్రమైన అంతర్గత, ఆర్థిక ఒత్తిడులను ఎదుర్కొంటూ పతనం అంచున నిలిచినట్లు తమకు సంకేతాలు అందాయని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్ సోషల్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకారం, మధ్యప్రాచ్యంలో కీలకమైన హర్మూజ్ జలసంధి దిగ్బంధనాన్ని వీలైనంత త్వరగా ముగించాలని ఇరాన్ అమెరికాను అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుండటంతో, అక్కడ ఏర్పడిన ఉద్రిక్తతలు గ్లోబల్ మార్కెట్లపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక ఇరాన్ తన అంతర్గత వ్యవస్థలో మార్పులు చేపట్టే దిశగా అడుగులు వేస్తోందని ట్రంప్ సూచించారు. నాయకత్వంలో సవరణలు, విధానాల్లో మార్పులు తీసుకురావడం ద్వారా దేశాన్ని స్థిరీకరించాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ఈ పరిణామాలు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇరాన్ పరిస్థితులపై స్పష్టత రావాల్సి ఉన్నప్పటికీ, ట్రంప్ వ్యాఖ్యలు భవిష్యత్‌లో మధ్యప్రాచ్య రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీయ వచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

# ఎరువులు, విత్తనాలు, కొనుగోళ్లలో సంక్షోభం తీవ్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 28 (ప్రజాకలం) :**

రాష్ట్ర రైతాంగాన్ని అన్ని విధాలుగా మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కపట రాజకీయాలు ఆడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట నాలుగేళ్ల క్రితం ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ఆ హామీలను పూర్తిగా మరిచి రైతులను దోపిడీ చేస్తున్నదని మండిపడ్డారు. ప్రత్యేకంగా రాహుల్ గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను కేటీఆర్ "మోసపు పత్రం"గా అభివర్ణిస్తూ, రైతుల నమ్మకాన్ని వంచించిన ఘోర రాజకీయ ఉదాహరణగా నిలిచిందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా, మాట తప్పిన కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మే 6న వరంగల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రైతు సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ చేసిన మోసాలను బహిర్గతం చేస్తూ రైతుల్లో అవగాహన కల్పించడమే లక్ష్యమని, ఈ సభ రాజకీయంగా కీలక మలుపు అవుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కేటీఆర్ స్వయంగా ఈ సమావేశానికి హాజరై రైతులకు భరోసా కల్పించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా, నకిలీ విత్తనాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం రైతులను అప్పుల బారిన పడేలా చేస్తోందని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తగ్గుముఖం పట్టిన రైతు ఆత్మహత్యలు ఇప్పుడు మళ్లీ పెరుగుతున్నాయంటే అది కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. కరెంట్ కోతలతో రైతులు పంటలను కాపాడుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని అన్నారు. రైతాంగానికి అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేసిన కేటీఆర్, రైతుల కోసం ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలను పార్టీ నేతలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతంపై కేటీఆర్ విస్తృతంగా చర్చించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని సూచించారు. కమిటీల పునర్వ్యవస్థీకరణ ద్వారా పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా మార్చాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. తదుపరి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ వ్యూహాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రతి వార్డు, ప్రతి బూత్‌లో పార్టీ బలాన్ని పెంచేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్



రివిజన్ (సర్) కార్యక్రమాన్ని అత్యంత కీలకంగా పరిగణించాలని కేటీఆర్ పేర్కొన్నారు. దొంగ ఓట్లు నమోదు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, కొత్త ఓటర్లను నమోదు చేయడంలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు. బూత్ స్థాయి సహాయకులను నియమించి అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చూసే బాధ్యత పార్టీపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంతో వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకలాపాలు మరింత దూకుడు సంతరించుకునే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్‌పై రాజకీయ దాడిని మరింత ముమ్మరం చేస్తూ, రైతు సమస్యలను కేంద్రబిందువుగా చేసుకుని పోరాటానికి సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

### - అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సౌజన్య



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 28 (ప్రజా కలం ప్రతినిధి ) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ని రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమం లో రానున్న వానాకాలం సీజన్ దృష్ట్యా పలు అంశాల పైన రైతులకి అవగహన కల్పించడం జరిగింది. సరియైన మోతాదులో యూరియా వాడకం, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,మార్కెట్లో డిమాండ్ కలిగిన అధిక దిగుబడి పొందే వరి రకాల సాగు, మితంగా క్రిమిసంహారక రసాయనాల వినియోగం, సేంద్రియ వ్యవసాయం తదితర అంశాల పైన పొలాస వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సౌజన్య అవగాహన కల్పించారు. మొక్కజొన్నలో మోతాదుకు మించి విచక్షణ రహితంగా ఏరియా వాడుతున్నారు అని ఎకరానికి మూడు నుంచి నాలుగు బస్తాలు మాత్రమే వాడాలి అని అలాగే నానో యూరియా వాడాలి అని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగు రైతులకి లాభదాయకంగా ఉంటుందని రైతులు ఆయిల్ ఫామ్ సాగికి ముందుకు రావాలి అని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ రమేష్, ఏఈఓ వినోద్, రైతులు పాల్గొన్నారు.

### కోరుట్ల గడి బురుజు భూముల రక్షణకు

## కౌన్సిలర్ల సంతకాల సేకరణ ప్రారంభం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా కలం) కోరుట్ల పట్టణంలోని గడి బురుజు స్థలాల్లో అవినీతి దస్తావేజులతో నమోదు చేసిన వీఎల్టీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా కొనసాగిన నిరసన దీక్షల



అనంతరం, అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక పోరాటాన్ని మరింత బలపరుస్తూ మంగళవారం నుండి కౌన్సిలర్ల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బీజేపీ కౌన్సిలర్లతో సంతకాల సేకరణ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్లు గడి బురుజు భూముల పరిరక్షణకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ, వీఎల్టీల రద్దు కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.గడి బురుజు భూములు ప్రజల ఆస్తి అని, అవినీతి దస్తావేజులతో వాటిని ఆక్రమించడం అంగీకారయోగ్యం కాదని అఖిలపక్ష నాయకులు అన్నారు. ప్రజల హక్కులను కాపాడేందుకు ఈ పోరాటాన్ని చివరి వరకు కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ పేట భాస్కర్, ఎండి ముజాహిద్,తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు,చింత భూమేశ్వర్, సుతారి రాములు, భూపెల్లి నగేశ్, షాహేద్ మహ్మద్ షేక్, కుంచెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం



పెద్దపల్లి,ఏప్రిల్ 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆరోపించారు. ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కొనుగోలు కేంద్రాల్లో వసతులను కల్పించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ. చివరి గింజ వరకు వరి,మొక్కజొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి,వెంటనే నగదును ఖాతాల్లో జమ చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, టార్పాలిన్ కవరులను సమకూర్చాలని, హమాలీ చార్జీలను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. సీఎంఆర్ చెల్లించని రైసుమిల్లులకు ధాన్యం విక్రయించవద్దని,డీఫాల్టర్లపై చర్యలు తీసుకోవాలాని,తూనికల యంత్రాలను సంబంధిత అధికారులు సమీక్షించాలని కలెక్టరును కోరినట్లు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నాయకులు శిలివేరు ఓదెలు,భూషణవేని శ్రీనివాస్,మోర మనోహర్,జెట్టి రాజు,కలవేణ స్వామి తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టి వ్యక్తి మృతి...

మల్లాపూర్ ఏప్రిల్ 28 ( ప్రజా కలం ప్రతినిధి)

ఇసుక ట్రాక్టర్ బైక్ ను ఢీ కొనడం తో వ్యక్తి మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండలం పాత ధాం రాజ్ పల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నడికుడ గ్రామానికి చెందిన యారా



గంగారం గత కొంత కాలంగా పాత ధాం రాజ్ పల్లి నుండి మొగిలిపేట వరకు ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల్లో హెల్పర్ పని చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్న సమయం లో మల్లాపూర్ నుండి పాత ధాం రాజ్ పల్లి వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ అతి వేగంగా వచ్చి గంగారం మోటార్ సైకిల్ కి ఢీ కొట్టడం తో గంగారం కు తీవ్ర గాయాలు అయ్యి అక్కడిక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ అతి వేగంగా నడిపి ప్రమాదానికి కారణం అయిన ట్రాక్టర్ డ్రైవర్ గంధం రాజేష్ ను గుర్తించి,మృతుడి భార్య యారా దేవ గంగు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# మేడే పోస్టర్ విడుదల

### 141వ మే డే ను సక్సెస్ చేయాలి - కార్మిక హక్కులను కాపాడాలి

### ఎఐటియుసి జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ఎండి ఉస్మాన్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా కలం) మున్సిపల్ కార్యాలయం ముందర 'మేడే' (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ వేడుకలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ఎండి ఉస్మాన్ పిలుపునిచ్చారు. 141వ మేడే పోస్టర్ ను మున్సిపల్ కార్మికులతో కలసి విడుదల చేశారు ఈసందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినం కోసం చేసిన చారిత్రక పోరాటానికి గుర్తుగా మేడేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. కార్మికుల హక్కులు, సంక్షేమం, సమాన వేతనం కోసం జరిగిన ఆ పోరాటం ప్రపంచ కార్మిక ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక కోడ్స్ కార్మికుల హక్కులను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కోడ్ ల వల్లపని గంటలు పెరిగే ప్రమాదం ఉంది,కాంట్రాక్ట్ ఉద్యోగాలు పెరిగి శాశ్వత ఉద్యోగాలు తగ్గే అవకాశం ఉందినీ, ట్రేడ్ యూనియన్ల హక్కులు పరిమితం అవుతున్నాయని, కార్మికులకు లభించే



భద్రతా, సంక్షేమ ప్రయోజనాలు తగ్గే పరిస్థితి ఏర్పడుతోంది. ఇవి కార్మిక వర్గాన్ని బలహీనపరిచే చర్యలుగా వారు విమర్శించారు. ఈ కార్యాలయంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు లంక శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి ఏ అనిల్ ఉపాధ్యక్షులు శ్రీను కోశాధికారి లంక సందీప్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికుల ఐక్యతతోనే హక్కులను కాపాడుకోవచ్చని, మేడే స్ఫూర్తిని కొనసాగిస్తూ పెద్ద ఎత్తున కార్యక్రమాల్లో పాల్గొని మేడేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అధ్యక్ష పదవికి జెట్టి లింగం రాజీనామా చేయాలి

### - మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా కలం) కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ అధ్యక్ష పదవిలో కొనసాగుతున్న జెట్టి లింగం ముందుగా పదవికి రాజీనామా చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టిన జెట్టి లింగం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం ఆస్యస్పదంగా ఉందన్నారు. గతంలో కౌన్సిలర్ గా గెలిచి టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపారని దాని ద్వారా కౌన్సిల్ సభ్యత్వం కోల్పోయారని అన్నారు. రెండుసార్లు టికెట్లు ఇవ్వగా ప్రజల మద్దతు కోల్పోయి ఓడిపోయారని, ఎర్రోళ్ల హనుమల్లు మొదటి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా యామ రాజయ్యకు వైస్ చైర్మన్ గా ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. బర్ల సాయన్న కుమారుడికి టికెట్ ఇవ్వడం జరిగిందని, షాకీర్ కు ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందని వెల్లడించారు. ప్రజల మద్దతు కోల్పోయి ఓడిపోయారని, కొందరు కలెక్షన్ చేసి ఓడిపోయారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ నాయకత్వం లోపం అంటూ ఆరోపణ చేసిన వారికి కాంగ్రెస్ పార్టీ ఎంతో ఉన్నత పదవులు ఇచ్చిందని పదవులను అనుభవించి ఇప్పుడు ఆరోపించడం సరికాదన్నారు. నాయకుడు జువ్వాడి నర్సింగారావు నాయకత్వం బలంగా ఉందని అందుకే కోరుట్ల మెట్ పల్లి నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జువ్వాడి నర్సింగ రావు నాయకత్వంలో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రివర్గంతో మాట్లాడి ఎక్కువ నిధులు తీసుకువస్తూ అభివృద్ధికి తోడ్పడుతున్నారని వివరించారు. వారి నాయకత్వం పట్ల తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలో అత్యధిక సర్పంచులు కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు కచ్చితంగా గెలుచుకుంటామని అన్నారు. తనకు పార్టీ ఏం చేసిందో మరచి చౌకబారు విమర్శలు చేసి పబ్లిసిటీ పొందాలని భావిస్తున్న జెట్టి లింగం ముందుగా పట్టణ అధ్యక్ష పదవి రాజీనామా చేయాలని మైలరపు లింబాద్రి డిమాండ్ చేశారు. కో ఆప్షన్ గా ఎన్నికైన గజం లక్ష్మి రవి మాట్లాడుతూ తాము కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని చెప్పుకున్నారు. ఈ సమావేశంలో పందిరి రమేశ్, నునుగొండ నరేశ్, కాజా అజీమ్, మాసుల ప్రవీణ్, మహేశ్, గుడికందుల అజయ్, కో-ఆప్షన్ పన్నాల మాధవరెడ్డి, నాయకులు ముఖిమ్,రైస్,గజంరవి, రాజారెడ్డి, ద్యవనపల్లి రాజారాం, ధ్యావన పెల్లి గణేశ్, రజాక్, ఆఫీజ్, బర్ల వంశీ, సూరి, షేక్ మహ్మద్, గోలి సుధాకర్, బుర్ర మహేందర్, పెంట ప్రణయ్, వంగ వేణు, బత్తుల భరత్, నాయిని సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు గింజకు సర్కారు భరోసా

### - ఇటు గింజ కొనుగోలు.. అటు ఇంటి మంజూరు

### - ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి,ఏప్రిల్ 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రైతు సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తి లేదని, నియోజకవర్గంలోని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. మంగళవారం పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి,రాగినేడు, కుర్మపల్లి, అందుగులపల్లి,దేవునిపల్లి,రంగాపూర్, గౌరెడ్డిపేట,ముత్తారం,హన్మంతునిపేట,చీకురాయి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కటింగ్ పేరుతో రైతులను నిలువు దోపిడీ చేశారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం సేకరిస్తున్నామని,కొనుగోలు చేసిన వెంటనే ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. సన్న వడ్లకు బోనస్ అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని,రైతు భరోసా నిధులు కూడా విడతల వారీగా విడుదలవుతాయని,రైతులు దుష్ప్రచారాలను నమ్మవద్దని కోరారు. రైస్ మిల్లర్ల నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం రంగాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో 30 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి, ఇసుక విధానం సరళీకరణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన





పేర్కొన్నారు. రైతులు భూసారాన్ని పెంచేందుకు సేంద్రియ ఎరువులు వాడాలని మరియు పంట మార్పిడిపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,సింగిల్ విండో అధికారుల తోపాటు నూగిల్ల మల్లయ్య,కూర మల్ల రెడ్డి,అరె సంతోష్,కట్కూరి సుధాకర్ రెడ్డి,బండారు రామూర్తి,గుజ్జుల కుమార్,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతన్నకు రాజసంగా నిలుస్తున్న ప్రజా పాలన

మల్లాపూర్, ఏప్రిల్ 28: ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రైతును రాజు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం విజయవంతమైన అడుగులు వేస్తోందని రైతు ఉద్యమ నాయకుడు మామిడి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వాలు రైతుల సమస్యలను సమర్థంగా పరిష్కరించడంలో విఫలమయ్యాయని, వరి వేస్తే ఉరి అన్న పరిస్థితులు రైతులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. మక్కజొన్న కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ధర్నాలు చేస్తే నాన్–బెయిలబుల్ కేసులు పెట్టడం, రైతులకు సంకెళ్లు వేసి కోర్టుల



ముందు హాజరు పరచడం వంటి ఘటనలను రైతులు మరచిపోలేదన్నారు. అయితే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని మక్కజొన్న, వరి కొనుగోళ్లు సమర్థంగా నిర్వహించడంతో పాటు సన్న వడ్లకు బోనస్ ప్రకటించడం హర్షణీయమని తెలిపారు. రైతుల పక్షపాతిగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వానికి రైతుగా, రైతు ఉద్యమ నాయకునిగా తన సలాం తెలియజేస్తున్నానని రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇదే విధానంతో కొనసాగితే తెలంగాణలో రైతు ఆత్మహత్యలకు చెక్ పడటమే కాకుండా రైతు నిజమైన రాజుగా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుంది అని ఆయన ఆకాంక్షించారు.

## జిల్లా నోడల్ ఆఫీసర్‌గా తుల శోభారాణి నియామకం

పెద్దపల్లి,ఏప్రిల్ 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) తెలంగాణ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ కార్యకలాపాలను జిల్లా స్థాయిలో సమన్వయం చేసేందుకు పెద్దపల్లి జిల్లా నోడల్ ఆఫీసర్‌గా తుల శోభారాణి నియమితులయ్యారు. ప్రస్తుతం అంతర్గాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆమెను,జిల్లా కలెక్టర్ ఆమోదంతో జిల్లా విద్యాధికారి శారద నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కలెక్టర్, విద్యాధికారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. శోభారాణి ఎంపిక పట్ల జిల్లా యువజన క్రీడల అధికారి అక్కపాక సురేష్,జిల్లా ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్,వ్యాయామ విద్య



ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్‌లతో పాటు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు కే. శ్రీనివాస్, విజయ్,శైలజ,మాధవి,మాధురి తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

## సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిది

### - జిల్లా ఇంచార్జీ కార్మిక శాఖాధికారి మహమ్మద్ రఫీ


### - శ్రమజీవుల హక్కులపై అవగాహన సదస్సు



పెద్దపల్లి,ఏప్రిల్ 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)సమాజ గమనంలో కీలక పాత్ర పోషిస్తున్న శ్రమజీవుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని,వాటిని ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జీ కార్మిక శాఖాధికారి మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్‌లోని కార్మిక శాఖ కార్యాలయ ఆవరణలో శ్రమజీవుల హక్కులు,చట్టాలపై కార్మిక సంఘాల నాయకులకు మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కార్మికుల సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రమాద బీమా మరియు ఇతర రక్షణ చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. యూనియన్ నాయకులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా,క్షేత్రస్థాయిలో కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మే డే స్ఫూర్తిని చాటుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక లోకానికి ఆయన ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి,గోదావరిఖని, మంథని ప్రాంతాలకు చెందిన కార్మిక శాఖ అధికారులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పెద్దపల్లి,ఏప్రిల్ 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం ఒక నిరుపేద కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో కుమ్మరికుంట గ్రామానికి చెందిన ఆవునూరి బాపయ్య (33) అక్కడికక్కడే మృతి చెందారు. పెద్దపల్లి పట్టణ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం కుమ్మరికుంట గ్రామానికి చెందిన బాపయ్య మేస్త్రి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం ఉదయం తన మోటార్ బైక్ పై పని నిమిత్తం రంగంపల్లి మీదుగా పెద్దపల్లి వైపు వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. కోర్టు చౌరస్తా వద్దకు చేరుకోగానే వెనుక నుండి అతివేగంగా వచ్చిన ఓ గుర్తుతెలియని వాహనం బాపయ్య బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయమైన బాపయ్య అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఆపకుండా వేగంగా వెళ్లిపోయింది. మృతునికి భార్య రజిత,కుమారుడు రిస్విత్(7),కుమార్తె అశ్విత (6)ఉన్నారు. చేతికి అందిన పిల్లలు ఉన్న సమయంలో,తండ్రి మరణించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పెద్దపల్లి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి,నిందితుడి కోసం గాలిస్తున్నారు.



ప్రజా కలం

బుధవారం, ఏప్రిల్ 29, 2026

# మండే సూరీడు...

సూర్య భగవానుడు మండిపోతున్నాడు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మూడు రోజుల క్రితం వరకు చల్లబడ్డ వాతావరణం.. ఒక్కసారిగా వేడెక్కింది. సోమవారం రాష్ట్రంలోనే నిర్మల్ మండలంలోని అక్కాపూర్ గ్రామంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. వేసవి కాలం ముందే వచ్చేసింది. మార్చి నెల ఆరంభం నుంచే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. మరో 2 నెలలు కష్టమేనని చెప్పింది. ప్రస్తుతం 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఇక మే నెలలో నలభై ఐదు డిగ్రీలు దాటే అవకాశముందని అంచనా వేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎండల తీవ్రత ఎక్కువగానే ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.అనేక ప్రాంతాల్లో సాధరణం కంటే నాలుగైదు డిగ్రీలు అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక వాడగాల్పులు కూడా ప్రారంభమయ్యాయి. ఉదయం వేళ కొంత చల్లగాలులు వీస్తున్నా ఉదయం పది గంటల నుంచి మాత్రం వేడిగాలుల తీవ్రత ప్రారంభం అవుతుండటంతో వడదెబ్బ తగిలే అవకాశముందని వాతారణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే మూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుందని, ప్రాణాల మీదకు తెచ్చుకోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండల తీవ్రత కారణంగా అనేక వ్యాధులు సంక్రమించే అవకాశముందని, డీహైడ్రేషన్ కు లోను కాకుండా ప్రజలు తరచూ నీటిని తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు.తెలంగాణలోనూ హైదరాబాద్ నగరం ఉదయం పది గంటలకే వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారు ఇంటి నుంచి బయటకు రాకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ప్రజలు ఇప్పటికే అనేక వ్యాధులు బారిన పడి ఆసుపత్రులలో చేరుతున్నారని వైద్యులు చెబుతున్నారు. తీవ్రమైన జ్వరంతో పాటు జలుబు, దగ్గు, ఒళ్లునొప్పుల వంటి వాటితో వస్తున్నారని, కొందరు జ్వరంతో స్పృహకోల్పోతున్నారని కూడా చెబుతున్నారు. ఎండల తీవ్రతకు వ్యాపారాలు దెబ్బతినడంతో చిరు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. ఆహార విషయాల్లో కూడా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.ఢిల్లీ సహా ఉత్తర భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ వీకెండ్‌లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దిల్లీలోని కొన్ని ఏరియాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటాయి. ఎండల తీవ్రత పెరగడంతో అధికారులు ఈ హెచ్చరికలు జారీ చేశారు.రాబోయే రెండు, మూడు రోజుల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్ సహా మధ్య, పశ్చిమ భారత్‌లోని కొన్ని రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.వేసవికాలంలోని తీవ్రమైన ఎండలు ప్రాణాంతకంగా మారొచ్చు. తీవ్రమైన వేడి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవడమే కాకుండా ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం కావచ్చు.ఉత్తర, మధ్య భారతంలో ఉష్ణోగ్రతలు వారాంతంలో మరో 2-3 డిగ్రీల సెంటిగ్రేడ్ పెరిగే అవకాశం ఉందని శుక్రవారం వాతావరణ శాఖ తెలిపింది.ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కోవడానికి పాఠశాలలకు దిల్లీ విద్యా శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది.బహిరంగ ప్రదేశాల్లో క్లాస్‌లు నిర్వహించకూడదని, ఎండలో జరిగే స్కూల్ అసెంబ్లీలను తగ్గించాలని లేదా ఇండోర్‌లో నిర్వహించాలని సూచించింది.పిల్లలు నీళ్లు తాగాలని గుర్తు చేసేందుకు ప్రతి 45-60 నిమిషాలకు ఒకసారి బెల్ మోగించాలని కూడా సూచించింది.2024లో భారత్ ఎదుర్కొన్న మూడింట ఒకవంతు వడగాల్పులకు వాతావరణ మార్పులే కారణమని ఆ ఏడాది మెడికల్ జర్నల్ లాన్సెట్ ప్రచురించిన ఒక రిపోర్టులో పేర్కొన్నారు.2024లో తీవ్రమైన ఎండల కారణంగా దాదాపు 247 బిలియన్ గంటల(24,700 కోట్ల గంటలు) పని సమయాన్ని కోల్పోయినట్లు, దానివల్ల 19,400 కోట్ల డాలర్ల ఆదాయం నష్టపోయినట్లు ఈ రిపోర్ట్ అంచనా వేసింది.ప్రధానంగా వ్యవసాయం, నిర్మాణరంగం వంటి సెక్టార్లు ప్రభావితమైనట్లు పేర్కొంది.ఎక్కువ సమయం పాటు తీవ్రమైన వేడికి గురవ్వడం వల్ల ఆరోగ్యంపై పలు దుష్ప్రభావాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు.ఉష్ణోగ్రతలు పెరిగితే డీహైడ్రేషన్, వడదెబ్బ, గుండె సంబంధిత ఒత్తిడి, మరణం సంభవించే ప్రమాదం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా పసిపిల్లలు, వృద్ధులు, ఆరుబయట పనిచేసే కార్మికుల్లో ఈ ముప్పు ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.వేడి ఎక్కువగా ఉన్నప్పుడు నీరు ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 3 నుంచి 4 లీటర్లు నీరు తాగాలి. కాకరకాయ, దోసకాయ, సొరకాయ వంటి వాటర్ రిచ్ కూరగాయలు డైట్లో చేర్చుకోవాలి. ఇవి శరీరాన్ని కూల్‌గా ఉంచుతాయి. నీటి శాతం ఎక్కువగా ఉండే వాటర్‌మెలన్, మస్క్‌మెలన్ కూడా తీసుకోవచ్చు. ఇవి మీకు ఫ్రెష్ ఫీల్ ఇస్తాయి. బొప్పాయిని కూడా వేసవిలో తీసుకుంటే మంచిది. ఇది జీర్ణ సమస్యలను దూరం చేసి.. శరీరాన్ని లైట్‌గా ఉండేలా చేస్తుంది.మజ్జిగ శరీరానికి చల్లదనం ఇచ్చి డీహైడ్రేషన్‌ను తగ్గిస్తుంది. నిమ్మరసం విటమిన్ అతో పాటు ఎలక్ట్రోలైట్స్ అందిస్తుంది. కొబ్బరి నీరు నేచురల్ ఎలక్ట్రోలైట్ డ్రింక్ అవుతుంది. వెంటనే ఎనర్జీ అందిస్తుంది. వేసవిలో ఎక్కువ మసాలాలు ఉండేవి కాకుండా లైట్ ఫుడ్స్ తీసుకుంటే మంచిది. అవి సులభంగా జీర్ణమవుతాయి.ఎండలో బయటకు వెళ్లకపోవడమే మంచిది. కానీ బయటకు వెళ్లాల్సి వస్తే.. నీరు తీసుకెళ్లండి. ఎక్కువ సేపు ఎండలో ఉండొద్దు. లైట్, కాటన్ దుస్తులు వేసుకోండి. మద్యాహ్నం 12 నుంచి 3 మధ్య బయటకు వెళ్లడం తగ్గించండి. అలాగే ఫుడ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోండి. ఇవి డీహైడ్రేషన్, అలసట వంటివి తగ్గిస్తాయి. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా హెల్ప్ చేస్తాయి.

# బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఏప్రిల్ 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ బాలల సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మిషన్ వాత్సలయ్,అంగన్వాడీ సేవలు, ప్రీ-ప్రైమరీ విద్య,బాలల సదనాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య,సముచిత పోషకాహారం,సురక్షిత వాతావరణం పొందే హక్కు ఉందని స్పష్టం చేశారు.ఏ చిన్నారికి అయినా సమస్యలు ఎదురైతే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలో విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు నాణ్యత పెంపుపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు.విద్యార్థుల చదివే సామర్థ్యం,పఠన అవగాహన వంటి సూచికల్లో గణనీయమైన మెరుగుదల నమోదైందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు సమతుల్య పోషకాహారం అందిస్తూ,వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.ఆర్.బీ.ఎస్.కే కార్యక్రమం ద్వారా పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ,ఏ ఆరోగ్య సమస్య ఉన్నా తక్షణ చికిత్స అందిస్తున్నామని,అవసరమైతే శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం బాల్యవివాహాల రహిత గ్రామంగా ఎంపికైన పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ కు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్‌ను అందజేశారు.బాల్యవివాహాల నిర్మూలనలో గ్రామ ప్రజలు చూపిన చైతన్యం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ రావు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజమే లక్ష్యం

## - మదర్ థెరిసా కళాశాలలో భరోసా చైతన్య సదస్సు

పెద్దపల్లి,ఏప్రిల్ 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పెద్దపల్లి జిల్లాలో భరోసా బృందం విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది.మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల మరియు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు,మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భరోసా కేంద్రం బాధ్యులు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సాంకేతికతను ఆసరాగా చేసుకుని మాయమాటలతో మహిళలను,విద్యార్థినులను వంచించే వారి సంఖ్య పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.నేరాలను అదుపు చేయడంలో కేవలం పోలీసులే కాకుండా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సమాజంలో వేళ్లూనుకున్న లింగ వివక్షను వీడి పిల్లలను సమానత్వంతో పెంచాలని,బాల్య వివాహాల వంటి దురాచారాలను పూర్తిగా నిర్మూలించాలని కోరారు.ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా మోసం జరిగినట్లు గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని




సూచించారు.మాదక ద్రవ్యాల మహమ్మారి నుండి యువతను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.మహిళలపై అసభ్య ప్రవర్తన లేదా వేధింపులు ఎదురైనప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని, బాధితులకు భరోసా కేంద్రం ద్వారా లభించే న్యాయ,వైద్య మరియు కౌన్సెలింగ్ సదుపాయాలను వివరించారు. పోక్సో చట్టం ప్రాముఖ్యతను, చట్టపరమైన రక్షణ కవచాలను ఈ సందర్భంగా విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో భరోసా ఇన్-ఛార్జ్ ఎస్.ఐ ఎం.లావణ్య, కో-ఆర్డినేటర్ మరియు కౌన్సెలర్ కె.ఆశ్రిత,లీగల్ సపోర్ట్ పర్సన్ ఎం.సంధ్యారాణి,సపోర్ట్ పర్సన్స్ ఎం.డి.అస్మా,ఏ.ఎన్.ఎం వి.భారతి,కళాశాల యజమాన్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయి వైద్యుడు 'టి.వి రావు'

## -46 ఏళ్ల వైద్య ప్రస్థానం..డాక్టర్ టి.వెంకటేశ్వర్ రావుకు ఆత్మీయ వీడ్కోలు






పెద్దపల్లి,ఏప్రిల్ 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ ఆ రోజు ఒక ప్రత్యేకమైన భావోద్వేగానికి వేదికైంది.అది ఒక డాక్టరుకు జరుగుతున్న మామూలు సన్మానం కాదు,ఒక కుటుంబ సభ్యుడిని సాగనంపుతున్న వేళ కలిగే ఆవేదన.గత 46 ఏళ్లుగా కాలంతో సంబంధం లేకుండా,రేయింబవళ్లు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న డాక్టర్ టి. వెంకటేశ్వర్ రావు త్వరలో హైదరాబాద్‌కు మారిపోతున్నారనే వార్త స్థానికులను కలచివేసింది.ఆయన్ను ఘనంగా గౌరవించుకోవాలని నిర్ణయించుకున్న సుభాష్ నగర్ వాసులు,శ్రేయోభిలాషులు అంతా కలిసి ఒక ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.స్వీట్లు తినిపించి,బొకేలు అందిస్తూ,శాలువాలతో ఆయనను సత్కరిస్తున్న వేళ అక్కడ ఉన్నవారందరి కళ్లు చెమ్మగిల్లాయి.ఈ సందర్భంగా కాలనీ వాసి గండు రంగయ్య మాట్లాడుతూ డాక్టర్ వెంకటేశ్వర్ రావు సేవలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. పేదవాడు వచ్చినా,ధనికుడు వచ్చినా ఏనాడూ తేడా చూపలేదని, ఎన్నో కుటుంబాలకు ఆయన ఆరోగ్యాన్ని ప్రసాదించారని కొనియాడారు.డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో ఉండాలి.అని కోరుకుంటూ కొందరు మహిళలు, కాలనీవాసులు కన్నీరు పెట్టుకోవడం చూస్తుంటే,ఆయన ప్రజలతో ఎంతలా మమేకమయ్యారో అర్థమవుతుంది.ఈ ఆత్మీయతకు చలించిపోయిన డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు తనపై చూపిన ప్రేమాభిమానాలు జీవితాంతం మధుర స్మృతులుగా నిలిచిపోతాయని అన్నారు.తాను హైదరాబాద్‌కు వెళ్తున్నా,ఈ మట్టితో ఉన్న బంధం తెంచుకోలేనని,కనీసం నెలకు ఒకసారైనా పెద్దపల్లికి వచ్చి అందరినీ కలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉనుకొండ రాజు,మధు, వైకుంఠం,ప్రకాష్,ప్రవీణ్,సోడా బాబు,తూముల శ్రీనివాస్ వంటి ప్రముఖులతో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని,తమ ప్రియతమ వైద్యుడికి నిండు హృదయంతో వీడ్కోలు పలికారు.46 ఏళ్ల వైద్య ప్రయాణం ముగిసినా,పెద్దపల్లి చరిత్రలో డాక్టర్ వెంకటేశ్వర్ రావు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# మేకగూడలో ఘనంగా గ్రామ దేవత ఉత్సవాలు

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ

నందిగామ ఏప్రిల్ 28 (ప్రజా కలం):ప్రతినిధి నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామంలో గ్రామ దేవతలైన అయిన మైసమ్మ అమ్మవారి పండుగ వేడుకలు మంగళవారం రోజున కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంకర్ మరియు నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా మేకగూడ గ్రామం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గ్రామదేవతలను మనస్ఫూర్తిగా నమ్ముకుని





కొలుచుకుంటు గ్రామస్తులంతా కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఎంతో ఆనందకరమని మరియు మన భారతదేశ హిందూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైన గ్రామ దేవతల పండుగలు ప్రజలందరినీ ఏకం చేస్తాయని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. మరియు గ్రామ దేవతల ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామంపై ఉండాలని మేకగూడ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహణ

## - 57 సంస్థలతో 1799 ఉద్యోగ అవకాశాలు లభ్యం

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ఏప్రిల్ 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని నిరుద్యోగ యువత కలలను సాకారం చేస్తూ,వారి ముంగిటకే ఉద్యోగ అవకాశాలను తీసుకువచ్చేందుకు జిల్లా యంత్రాంగం భారీ ఉపాధి



మేళాకు శ్రీకారం చుట్టింది.జిల్లా పరిపాలన యంత్రాంగం, తెలంగాణ నైపుణ్య విజ్ఞాన సంస్థ మరియు డీట్ సంయుక్త ఆధ్వర్యంలో మే 6న జిల్లా కేంద్రంలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 57 ప్రముఖ బహుళజాతి మరియు స్వదేశీ సంస్థలు పాల్గొంటున్నాయి. టెలికాం,కమ్యూనికేషన్,కస్టమర్ సపోర్ట్,బిపిఒ, సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్,ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో మొత్తం 1799 ఖాళీలను ఈ మేళా ద్వారా భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.పదవ తరగతి,ఇంటర్మీడియట్, ఐటిఐ,డిప్లొమా,డిగ్రీ,బి.ఫార్మసీ,ఇంజనీరింగ్,ఎంబీఏ చదివిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు తమ వెంట విద్యార్హత ధృవీకరణ పత్రాలు,రెజ్యూమ్‌లతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.అభ్యర్థులు ముందుగా డీట్ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లా యువతను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది,వారికి గౌరవప్రదమైన ఉపాధి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ మేళాను కూడా యువత పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# గంజాయి నిర్మూలన పైన అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై

## - జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు

వెల్గటూర్, ఏప్రిల్ 28 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామం లో గంజాయి నిర్మూలన పైన అవగా హన కార్యక్రమం నిర్వహించిన వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, మంగళవారం రోజున జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామం లో గంజాయి నిర్మూలన పైన అవగాహన కార్యక్రమం





నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, యువతకు గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. గంజా యి వినియోగం ఆరోగ్యాన్ని, కుటుంబ వ్యవస్థను, భవిష్యత్తు ను నాశనం చేస్తుందని వివరించారు. అదేవిధంగా ఎవరైనా గంజాయి సాగు, రవాణా లేదా విక్రయాలకు పాల్పడినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలు గమనించి నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమం లో ముత్తునూర్ గ్రామా సర్పంచ్ పోచమల్లు, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఇంచార్జ్ చైర్మన్ గోల్ల తిరుపతి, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం సరే జోకడం ఎప్పుడు

## - వెల్గటూర్ మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ విజ్ఞప్తి

వెల్గటూర్, ఏప్రిల్ 28 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండలం లో వరి ధాన్యం కొను గోలు కేంద్రాలు ప్రారంభించారు సరే జోకడం ఎప్పుడు అని మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ డిమాండ్ చేశారు మంత్రి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ రైతులు పండించిన ధాన్యాన్ని కొనగోలు చేసి రైస్‌మిల్ కేటాయింపులు చేప ట్టండి ఇప్పటి వరకు గత 20 రోజుల నుండి వరి కోతలు మొదలు కావడం జరిగింది. కోసిన పంటను వరి కొనుగోలు కేంద్రాల లోకి తీసుకురావడం జరిగింది ఇప్పటి వరకు వడ్లు జోకడం జరగలేదు రైతుల్లో గుబులు



ప్రారంభం అయినది ఒకవైపు మండు టెండలు మళ్లీ ఒక్కసారి మబ్బులు రావటంతో రైతుల్లో ఆవేదనకు గురి అవుతున్నారు. అసలు డైరెక్ట్ గా రైస్‌మిల్ కేటా యింపు చేస్తే సరిపొతోంది ఇప్పటి వరకు రైస్ మిల్ కేటాయింపు చేయలేదు ఒకవేల ధాన్యం పంపిస్తే కొత విధిస్తే రైతులు నష్ట పోవాల ఎదైతే వరి ధాన్యం కొనుగో కేంద్రం నిర్వహకులు నిర్వహిసున్న సంఘాలు నష్టపోవాలా ఆలోచనా చెయ్యండి ఎలాంటి కొత లేకుండా ధాన్యాన్ని వెంటనే తరలించాలి ఇప్పటి వరకు ఒక బస్తా కూడా ధాన్యం బయటకు వెల్లలేదు కాస్త ముందు జాగ్రత్తగా ప్రభుత్వానికి విన్నపం తెలియజేస్తున్నాం గత కెసిఆర్ ప్రభుత్వం లో రైతు బంధు ఒకేసరి వెసారు కానీ ఈ ప్రభుత్వం లో బ్యాంక్ కిస్తీ లగా జమా చెయ్యడం జరుగుతుంది ఇపాటికే రైతు బంధు మూడు పంటలు ఎగనామమ్ పెట్టారు ధయచేసి దేశానికి అన్న పెట్టే రైతన్నను రాజును చేయండని వెల్గటూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## అధ్వానంగా నర్సరీల నిర్వహణ.. పట్టించుకోని గ్రామ అధికారులు!

నిర్మల్,ఏప్రిల్ 28(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలను



ఏర్పాటు చేయాలని ఆదేశించింది, ఇందుకోసం ప్రతి ఏటా లక్షల రూపాయల నిధులను కూడా వెచ్చిస్తోంది,అయితే, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా నర్సరీల నిర్వహణ అధ్వానంగా తయారైందని, ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారునిదర్శనంగా దొడర్నా గ్రామం..కుబీర్ మండలం దొడర్నా గ్రామపంచాయతీలోని నర్సరీ పరిస్థితి అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది,అక్కడ కనీసం ఒక్క మొక్క కూడా సరిగ్గాపెరగలేదు, మొక్కలు నాటాల్సిన కవర్లు చిరిగిపోయి, అందులోని మట్టి అస్తవ్యస్తంగా పడి ఉంది, నర్సరీ ప్రాంగణం మొత్తం పిచ్చి మొక్కలతో నిండి, నిర్వాహణ లేమితో దర్శనమిస్తోంది.

**ప్రశ్నిస్తున్న గ్రామస్తులు..** ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు ఎక్కడికి వెళ్తున్నాయని, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే నర్సరీలు ఇలా తయారయ్యాయని స్థానికులు మండిపడుతున్నారు, లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన నర్సరీలు ఇలా ఉంటే, ప్రభుత్వ లక్ష్యం ఎలా నెరవేరుతుందని వారు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు అధికారులు



నిర్మల్ ఏప్రిల్ 28 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన భవేశ్ మిశ్రా ను పలువురు అధికారులు, మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ లో నూతన కలెక్టర్ ను, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా ఏఎస్పీ సాయికిరణ్, పలువురు జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించారు. శాలువాలతో సన్మానించారు. తమని తాము కలెక్టర్ కు పరిచయం చేసుకొని, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




నిర్మల్ ఏప్రిల్ 28 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

పెట్రోల్, డీజిల్ సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై సంబంధిత అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకుల వివరాలు, రోజువారీగా పెట్రోల్, డీజిల్ అమ్మకాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు తప్పనిసరిగా వచ్చిన స్టాక్, అమ్మిన స్టాక్, మిగిలిన స్టాక్ వివరాలు డైలీ స్టాక్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎవరికి కూడా అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ ఇవ్వరాదన్నారు. పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా, నిల్వ చేయకూడదన్నారు. కృత్రిమ కొరత సృష్టించరాదని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా పై ప్రత్యేకంగా ఉంచాలన్నారు. జిల్లా ప్రజల అవసరాలను మేరకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్, ఏఎస్పీ లు అజ్మీరా సంకేత్ కుమార్, సాయి కిరణ్, ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిఎంహెచ్ఓ రాజేందర్, బీసీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సరే... నిర్వహణ సంగతేంటీ

హైదరాబాద్ : నగరంలోని చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధి బాధ్యతలను భుజాన వేసుకున్న 'హైడ్రా' కు ఇప్పుడు వాటి నిర్వహణ ఒక సవాలుగా మారింది. ఆక్రమణలను తొలగించి, చెరువులను సుందరీకరించిన తర్వాత వాటిని ఎవరు పర్యవేక్షించాలనే విషయంలో మున్సిపల్ అధికారులు, హైడ్రా మధ్య సందిగ్ధత నెలకొంది. అభివృద్ధి చేసిన తటాకాలను హైడ్రాకే వదిలేస్తూ జీహెచ్ఎంసీ చేతులు దులుపుకుంటోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువుల చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల బిల్లులు, రోజుకు మూడు షిఫ్టుల్లో పనిచేసే భద్రతా సిబ్బంది జీతభత్యాలు, ఇతర నిర్వహణ ఖర్చులు ఇప్పుడు ప్రధాన సమస్యగా మారాయి. నిబంధనల ప్రకారం చెరువు కట్టలు, బఫర్ జోన్ల బాధ్యతను మున్సిపల్ అధికారులు, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు చూడాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. నిధుల కేటాయింపు నేరుగా లేకపోవడం, హెచ్ఎండీఏ నిధులపైనే ఆధారపడాల్సి రావడంతో హైడ్రా వింత పరిస్థితిని ఎదుర్కొంటోంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు 20 చెరువుల్లో ఆక్రమణలను తొలగించారు. అంబర్‌పేటలోని బతుకమ్మకుంట, పాతబస్తీలోని బమ్రుల్ ఉద్దౌలా, కూకట్‌పల్లి నల్లచెరువు వంటి వాటిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రారంభించారు. అయితే, ఈ చెరువులను లోతుగా తవ్వి ట్యాంకుల్లా మార్చడం వల్ల వర్షాకాలంలో వరదను ఇవి ఎంతవరకు తట్టుకోగలవనే సందేహాలు నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

## ప్రతి ఏటా ఉప్పల వెంకటేశం గుప్త ఆధ్వర్యంలో పేదలకు తిరుమలేశుని దర్శనం

**- తిరుపతి ప్రయాణంలో 280 మంది పేద ప్రజలకు ఉచిత భోజన వసతులు అందించిన వెంకటేశం గుప్తా**

**- రజితోత్సవ వేల పుణ్య దంపతులకు సన్మానం చేసిన ఆర్యవైశ్య సంఘం పెద్దలు**

**- కుమారుల అండదండలతో పేదలకు ఉచిత తిరుపతి ప్రయాణం**



నందిగామ ఏప్రిల్ 28 (ప్రజా కలం):ప్రతినిధి

నందిగామ గ్రామంలోని ఉప్పల లక్ష్మమ్మ పెంటయ్యల పెద్ద కుమారుడైన ఉప్పల వెంకటేశం గుప్తా గత 25 సంవత్సరాలుగా రైతులను రైతు కూలీలను తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి దర్శనార్థమై మొదలుపెట్టిన గొప్ప కార్యక్రమం ఐదుగురితో మొదలై ఇప్పుడు వికారాబాద్ పరిగి రాజాపూర్ మిట్ట కోడు షాద్నగర్ హైదరాబాద్ కమ్మదనం చిలుకమర్రి పలు ప్రాంతాల పేద ప్రజలను తన సొంత ఖర్చులతో ప్రతి ఏటా రైలు టికెట్లు బుక్ చేసి ఉచిత ప్రయాణము మరియు వారికి కావలసిన భోజన వసతులను సమకూర్చి తిరుమలేశుని దర్శనార్థమై పంపిస్తూ ఉంటారు. ఒకటి కాదు రెండు కాదు ఈ ఏడాది 280 మందికి అన్ని వసతులు సమకూర్చి

నిరుపేదలు తిరుమలేశుని దర్శించుకునే కల కలగానే మిగలకూడదని వారికి ఆ తిరుమలేశుని దర్శనం అందిస్తూ తన ఔదార్యాన్ని చాటుకున్నాడు పేదవారికి తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఖర్చుతో కూడుకున్న పని అందులో శ్రీనివాసుని దర్శనం చేసుకోవాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది వారి కళ కలగానే మిగిలిపోకూడదని అలాంటి వారిని గుర్తించి ప్రతి ఏటా శ్రీనివాసుని దర్శనార్థమై పంపిస్తూ ఉంటారు ఇంత గొప్ప పని చేస్తున్న ఉప్పల వెంకటేశం గుప్త పుణ్య దంపతులకు రజితోత్సవ వేల సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు మరియు కుటుంబీకులు కాలనీవాసులు పాల్గొన్నారు

## ఇందిరా మహిళ డెయిరీ విజయవంతం చేసేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ - ఇందిరా మహిళా డెయిరీపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, ఏప్రిల్ 28(ప్రజా కలం న్యూస్ )

ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేసేందుకు విజయ డెయిరీ నమూనాను అనుసరిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మంగళవారం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీ అమలులో వ్యవస్థీకృత విధానాన్ని అనుసరించాలని సూచించారు. విజయ డెయిరీ ప్రతినిధులను కూడా ఆ బోర్డులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. దీనివల్ల మహిళా సంఘాలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, కార్యక్రమం సమర్థవంతంగా నడుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తుండగా, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా దశల వారీగా 40 వేల లబ్ధిదారులకు పశువులు పంపిణీ చేసి, రోజుకు 80 వేల లీటర్ల పాలు సేకరించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. విజయ డెయిరీ నమూనాను ప్రతిరూపంగా తీసుకుని, అవసరమైన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల మార్గదర్శకత్వాన్ని వినియోగించు కోవాలని సూచించారు. శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రతి నిర్ణయాన్ని లిఖిత పూర్వకంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎంఎన్ఆర్ఈజీఏ ( ఎన్ఆర్ఈజీఎస్ ) నిధులను లబ్ధిదారుల పశువుల షెడ్ల నిర్మాణానికి వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పశువుల కొనుగోలు లబ్ధిదారుల ఆమోదంతోనే జరగాలని, కొనుగోలు మార్గదర్శకాలపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. బీఎంయూ స్థాయిలో విజయ డెయిరీ సిబ్బంది నమూనాను




అనుసరించి, అదే విధానాన్ని ఇందిరా మహిళా డెయిరీలో అమలు చేయాలని, మహిళలు వివిధ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లబ్ధిదారులకు సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ( ఎల్ డి ఎం )తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, లబ్ధిదారుల కోసం నాన్-ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రానికి రోజు ఇతర రాష్ట్రాల నుంచి అనేక లీటర్ల పాలు దిగుబడి అవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ పశువుల పంపిణీ ద్వారా ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే పాలను సమర్థవంతంగా సేకరించేలా అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకుని, దశలవారీగా పాల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు అమలు విధానంపై వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రాజెక్టు విజయవంతం కోసం అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ., ట్రైబల్ వెల్ఫేర్, బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఏపిఎం., సంబంధిత మండల ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు ప్రక్రియ చేసుకోవాలి



**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ ఏప్రిల్ 28 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లా ప్రజలు జనగణన-2027లో భాగంగా నిర్వహిస్తున్న స్వీయ నమోదు ప్రక్రియను తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన-2027, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జనగణన దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, జనాభా గణాంకాల ఆధారంగానే ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ విధానాలను రూపొందిస్తాయని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొని సరైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. జనగణన ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో "ఇండ్ల జాబితా, ఇండ్ల గణన " కార్యక్రమాన్ని చేపట్టి, మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని చెప్పారు. రెండో దశ జనాభా గణనను 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో ప్రజలకు "సెల్ఫ్ ఎన్యుమరేషన్" సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు https://se.census.gov.in పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి కుటుంబ సభ్యుల వివరాలు సహా మొత్తం 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. నమోదు పూర్తైన అనంతరం లభించే 11 అంకెల SE IDను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వీయ నమోదు పూర్తి చేసిన కుటుంబాలు మే 11 తర్వాత ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు SE ID చూపిస్తే సరిపోతుందని, దీంతో గణన ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సీపీఓ జీవరత్నం, డీపీఆర్వో విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు నిరాశ చెందకూడదు

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ ఏప్రిల్ 28(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ఇంటర్మీడియట్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం సోఫీనగర్ కేజీబీవీలో ఇంటర్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, పరీక్షల్లో ఫెయిల్ కావడం జీవితంలో అంతిమం కాదని, భయాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులంతా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. పలు సబ్జెక్టులకు సంబంధించిన మెలుకువలను విద్యార్థులకు వివరించిన కలెక్టర్, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఆచరణాత్మక బోధన అందిస్తే విద్యార్థుల్లో విషయ అవగాహన మరింత పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, మండల విద్యాధికారి సిద్ది పద్మ, కేజీబివి ప్రత్యేక అధికారి సుజాత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల భద్రత మన బాధ్యత

**- బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి సరించాలి**

**- చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం**

**- ఘనంగా కిశోర బాలికల అవగాహన సదస్సు**



నందిగామ ఏప్రిల్ 28 (ప్రజా కలం):ప్రతినిధి నందిగామ మండల పరిధిలోని చేగురు గ్రామంలో నిర్వహించిన కిశోర బాలికల అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎ ఎస్ ఐ శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో చేకూరు గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికల రక్షణ, వారి విద్యాభివృద్ధి ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం అని అన్నారు. టీనేజ్ వయసులో బాలికలు ఎదుర్కొనే వివిధ సామాజిక సవాళ్ల మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన చట్టాలు, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సైబర్ భద్రతపై ఆయన కీలక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వార్డు సభ్యులు స్వాతి సురేష్, అర్చన భీమయ్య, శేఖర్, పూజిత ప్రవీణ్, రాజశేఖర్. మరియు మహిళా సంఘాల ప్రతినిధులు చంద్రకళ,టీచర్లు శివలీల, స్వర్ణలత, మంజులహొహొతదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి రైతు వేదికలో శాస్త్రవేత్తల సలహాలు:

**- అధిక యూరియా, బీటీ -3 విత్తనాల నుంచి హెచ్చరికలు!**

పాలేరు ఏప్రిల్ 28(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండలం కేంద్రంలోని మంగళవారం రైతు వేదికలో రైతుల ముందున శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, పాల్గొన్నారు. వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పావని, రైతులకు అధిక యూరియా వాడకం వల్ల కలిగే హానులు, సమతుల్య ఎరువుల వాడకం, పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయం మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఏడీఏ సతీష్, మాట్లాడుతూ, పంట అవశేషాలను తగలెత్తరాదని సూచించారు. వరిలో అధిక దిగుబడి ఇచ్చే రకాల గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలని, పత్తి సాగు చేసే రైతులు మేలైన విత్తనాలు ఎంచుకోవాలని చెప్పారు. బీటీ-3 విత్తనాలను ఎలాంటి పరిస్థితుల్లోనూ సాగు చేయకూడదని, అట్టి విత్తనాలు అమ్మడం, కొనడం, సాగు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సరైన వర్షపాతం నమోదైన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలు విత్తాలని సలహా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ టెక్నికల్ ఏవో అరుణ్, సీడ్ సర్టిఫికేషన్ బోర్డు మెంబర్ రేలా వెంకట్ రెడ్డిగారు, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీబాబు, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి రూ 2 లక్షల ఐదు వేలు విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి



పాలేరు ఏప్రిల్ 28(ప్రజా కలం న్యూస్ ) పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, అనునిత్యం తన దైవభక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో "స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి కందాళ ఉపేందర్ రెడ్డి, రూ రెండు లక్షల ఐదు వేల రూపాయలు విరాళం అందించారు రాబోయే రోజుల్లోనూ ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి,కి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,కి దేవాలయ నిర్మాణ కమిటీ, భైరవునిపల్లి గ్రామ గౌఢ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.మే నెల 11న శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం భైరవునిపల్లి గ్రామంలో మే 9-12 వరకు జరుగే శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని మే 11 న అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఆయన సతీమణి కందాళ విజయమ్మ, తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘీయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ, భైరవునిపల్లి గౌడ, సంఘం, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు అవగాహన.. బాల్య వివాహాల నిర్మూలనకు బాటలు

**- తహసీల్దార్ కె రవి కుమార్**




మల్హర్, ఏప్రిల్ 28 ప్రజాకలం ప్రతినిధి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం తాడిచర్ల ఎంపీడీవో కార్యాలయంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డిడబ్ల్యూఓ మల్లీశ్వరి, మహదేవపూర్ సీడీపీఓ రాధికా రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ బండి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ.. బాలికలు చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎంఆర్వో రవికుమార్ మాట్లాడుతూ..కిశోర బాలికలకు అవగాహన కల్పించడం ద్వారానే బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలించగలమని పేర్కొన్నారు. ఏపీఎం హనుమంతరావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ వయసులో అనవసర ఆకర్షణలకు లోనుకాకుండా తమ గోల్స్ సాధించడంపైనే దృష్టి పెట్టాలని సూచించారు.ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న చిరుధాన్యాలు, పల్లి పట్టీలు తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధిగమించవచ్చని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినయ్ మాట్లాడుతూ.. బాలికలు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా 14 ఏళ్లు నిండిన వారు సర్వైకల్ క్యాన్సర్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చైల్డ్ లైన్ కేస్ వర్కర్ సాయిరాం ఆపద సమయంలో సంప్రదించాల్సిన 1098, 181, 100 హెల్ప్ లైన్ నంబర్ల ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, సీసీలు, వీఓఏలు, అంగన్వాడీ టీచర్లు మరియు పెద్ద సంఖ్యలో కిశోర బాలికలు పాల్గొన్నారు.

## జనగణన-2027కు ఊపందించిన స్వీయ నమోదు

**- ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ప్రత్యేక వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ నమోదు అవకాశం**

ఏప్రిల్ 28 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)భారత ప్రభుత్వం చేపట్టిన జనగణన (సెంసస్)-2027 కార్యక్రమంలో భాగంగా "స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్రోల్మెంట్)" ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబబ్బిడీ రాజిరెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఏ.ఎస్.ఓ అరెల్లి రాజు సమక్షంలో స్వీయ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ నెల ఏప్రిల్ 26వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్ ద్వారా ప్రతి కుటుంబం తమ గృహ, కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. స్వీయ నమోదు ద్వారా కుటుంబాల వాస్తవ పరిస్థితులు, సభ్యుల వివరాలు, గృహ సమాచారం ప్రభుత్వానికి సమగ్రంగా అందుబాటులోకి వస్తాయని నాయకులు తెలిపారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాల అమలుకు ఈ సమాచారం కీలకమని, ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఓ ఆరెల్లి రాజు.మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్ ఇతర నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**
**- 3200 ఖాళీల భర్తీ లక్ష్యంగా మెగా జాబ్ మేళా**
**- 80కి పైగా కంపెనీల భాగస్వామ్యంతో భారీ ఉపాధి వేదిక**
**- జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి సంబంధిత అధికారు లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, ఏప్రిల్ 28 (ప్రజా కలం న్యూస్ ) ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమై మే 4న నిర్వహించనున్న జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, అందులో మెగా జాబ్ మేళా ఒక ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు. జాబ్ మేళా ద్వారా మొత్తం 3200 ఖాళీలను భర్తీ చేయనున్నామని, సుమారు మూడు రెట్లు అంటే 10 వేల మంది యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించి, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరైన వేదికను ఎంపిక చేయాలని ఆదేశించారు. యువతను పెద్ద ఎత్తున సమీకరించేలా ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ చానెల్స్, పత్రికలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. మెగా జాబ్ మేళాలో 80కి పైగా కంపెనీలు పాల్గొననున్నందున, వేదిక ఎంపికకు ముందు పోలీసు శాఖతో సమన్వయం చేయాలని, ప్రతి జిల్లాఅధికారి తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేదిక విశాలంగా ఉండి, వేచి ఉండే ప్రదేశం, కూర్చునే సదుపాయాలు, కంపెనీల స్టాల్స్ ఏర్పాటు చేసుకునే స్థలం ఉండాలని, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా ఉండాలని తెలిపారు. తాగునీరు, ఈవెంట్ కోఆర్డినేటర్లు, దిశా నిర్దేశక బోర్డులు, సైన్ బోర్డులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మెగా జాబ్ మేళా వేదికలో హై స్పీడ్ ఇంటర్నెట్, సాంకేతిక సిబ్బంది, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వంటి ఐటీ మౌళిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, సరిపడా పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణంలో వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, QR కోడ్ ద్వారా కంపెనీల వివరాలు, ఖాళీల సంఖ్య, అర్హతలు వంటి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలని తెలిపారు. టాస్క్ ద్వారా 80కి పైగా కంపెనీలు ఉదయం సమయానికే వేదికకు చేరుకునేలా చూడాలని, వారికి నగరంలో వసతి వంటి సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ, మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు. అభ్యర్థుల నమోదు, ఇంటర్వ్యూ ల నిర్వహణ, కంపెనీల సమన్వయం, యువత సమీకరణ వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళిక తో వ్యవహరించాలని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డివైఎస్ఓ సునీల్,ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ డబ్ల్యూ.జె. ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ ఈ. నకుల్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుమాధవ్, ఈడీఎం దుర్గ ప్రసాద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీర్ణ రుగ్మతలకు పూర్తి చికిత్స యశోద హాస్పిటల్ వైద్యులు

హనుమకొండ ఏప్రిల్ 28 ప్రజా కలం ప్రతినిధి

గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం జీర్ణవ్యవస్థ,కాలేయ సంబంధిత వ్యాధులకు సమగ్రమైన, అధునాతనమైన రోగి-స్నేహపూర్వక చికిత్సను అందించడంలో అగ్రగామి కేంద్రంగా ఉందనీ అత్యాధునిక మౌలిక సదుపాయాలు,అత్యంత అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు, మల్టీడిసిప్లినరీ సపోర్ట్‌తో, సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను అందిస్తోందనీ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఈ విభాగంలో ఆధునిక ఔట్ పేషెంట్ సేవలు,ప్రత్యేక ఇన్ పేషెంట్ సౌకర్యాలు,హై-డెఫినిషన్ ఇమేజింగ్ సిస్టమ్‌లతో కూడిన అత్యాధునిక ఎండోస్కోపీ సూట్‌లు ఉన్నాయి.24×7 అత్యవసర సేవలు, అధునాతన ICU సపోర్ట్, CT,MRI మరియు ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వంటి హై-ఎండ్ డయాగ్నోస్టిక్స్ అందుబాటులో ఉన్నాయనీ పూర్తిగా సన్నద్ధమైన ల్యాబొరేటరీలు,బ్లడ్ బ్యాంక్ సేవలు,రౌండ్-ద-క్లాక్ ఫార్మసీ ద్వారా రోగులకు ఒకే చోట సమయానుకూలంగా,సమర్థవంతమైన చికిత్స లభిస్తుందన్నారు. విశ్వసించదగిన నిపుణుల బృందం ఈ విభాగానికి జాతీయ మరియు అంతర్జాతీయ అనుభవం కలిగిన అత్యంత అర్హత పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్టుల బృందం నాయకత్వం వహిస్తోందన్నారు. అన్నవాహిక,కడుపు, పేగులు,కాలేయం, క్లోమం,పిత్త వ్యవస్థల వ్యాధులలో వీరికి విస్తృత నైపుణ్యం ఉందనీ క్లినికల్



రీసెర్చ్,అకడమిక్ ట్రైనింగ్ మరియు అంతర్జాతీయ సహకారాలలో చురుకుగా పాల్గొంటు రోగులకు తాజా ఎవిడెన్స్-బేస్డ్ చికిత్సలు అందేలా చూస్తున్నారు.

**సమగ్ర క్లినికల్ సేవలు**

గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం అనేక రకాల జీర్ణ రుగ్మతలకు పూర్తి చికిత్సను అందిస్తుంది:

- ఎసిడిటీ,రిఫ్లక్స్ మరియు అజీర్ణం
- ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ మరియు ఫంక్షనల్ గట్ డిజార్డర్స్
- దీర్ఘకాలిక కడుపు నొప్పి,ఉబ్బరం, విరేచనాలు మరియు మలబద్ధకం
- ఫ్యాటీ లివర్,హెపటైటిస్, సిర్రోసిస్ మరియు లివర్ ఫెయిల్యూర్ వంటి కాలేయ వ్యాధులు
- ప్యాంక్రియాటైటిస్‌తో సహా క్లోమ సంబంధిత రుగ్మతలు
- జీర్ణాశయ ఇన్ఫెక్షన్లు మరియు ఉదర క్షయ
- జీర్ణాశయ రక్తస్రావం మరియు రక్తహీనత
- పోషకాహార మరియు జీవనశైలి సంబంధిత జీర్ణ రుగ్మతలు

రోగి సంరక్షణలో ప్రారంభ రోగ నిర్ధారణ, ఆహార సలహాలు,జీవనశైలి మార్పులు, నివారణ సంరక్షణ మరియు దీర్ఘకాలిక ఫాలో-అప్‌కు ప్రాధాన్యత ఇస్తారు.

అధునాతన ఎండోస్కోపీ & మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సలు

ఎండోస్కోపీ యూనిట్‌లో పూర్తి స్థాయి డయాగ్నోస్టిక్ మరియు థెరప్యూటిక్ ప్రక్రియలు నిర్వహిస్తారు:

- అప్పర్ GI ఎండోస్కోపీ మరియు కొలానోస్కోపీ (స్క్రీనింగ్ మరియు ప్రారంభ క్యాన్సర్ గుర్తింపు)
- పాలిపెక్టమీ మరియు ఎండోస్కోపిక్ మ్యూకోసల్ రిసెక్షన్లు
- జీర్ణాశయ రక్తస్రావ నియంత్రణ
- పిత్తాశయ రాళ్లు మరియు క్లోమ రుగ్మతలకు ERCP
- ఖచ్చితమైన రోగ నిర్ధారణ మరియు స్టేజింగ్ కోసం ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్
- స్ట్రిక్చర్ల డైలటేషన్ మరియు స్టెంట్ల అమరిక
- అధునాతన థెరప్యూటిక్ ఎండోస్కోపిక్ ప్రక్రియలు

ఈ మినిమల్లీ ఇన్వేసివ్ పద్ధతులు పెద్ద సర్జరీల అవసరాన్ని తగ్గించి,త్వరితంగా కోలుకునేల,ఆసుపత్రి వాసం తక్కువగా ఉండేలా చేస్తాయి.

బలమైన మల్టీడిసిప్లినరీ సపోర్ట్

హెపటోబిలియరీ సర్జరీ,GI సర్జరీ, ఆంకాలజీ,రేడియాలజీ,పాథాలజీ, అనస్థీషియాలజీ,క్రిటికల్ కేర్ మరియు న్యూట్రిషన్ టీమ్‌లతో ఈ విభాగం సన్నిహితంగా పని చేస్తుంది.ఈ సహకార విధానం ద్వారా ప్రతి రోగికి సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా సమగ్రమైన, సమన్వయంతో కూడిన మరియు వ్యక్తిగతీకరించిన సంరక్షణ లభిస్తుందన్నారు.

**ప్రత్యేక దృష్టి: అధునాతన IBD కేర్**

యశోద హాస్పిటల్స్, సోమాజిగూడ ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్, క్రోన్స్ వ్యాధి మరియు అల్సరేటివ్ కొలైటిస్‌కు ఆధునిక మరియు సమగ్ర విధానంలో గుర్తింపు పొందింది.

ఈ కేంద్రం అందిస్తున్నవి:

- హై-డెఫినిషన్ ఎండోస్కోపీ మరియు ఇమేజింగ్‌తో కూడిన అధునాతన డయాగ్నోస్టిక్ టూల్స్
- బయోలాజిక్స్ మరియు స్మాల్ మాలిక్యూల్స్‌తో సహా తాజా చికిత్సలకు యాక్సెస్
- అధునాతన చికిత్సల కోసం ప్రత్యేక ఇన్ఫ్యూషన్ సేవలు
- ఆహార మార్గదర్శకత్వం, వ్యాక్సినేషన్ సపోర్ట్ మరియు కౌన్సెలింగ్‌తో వ్యక్తిగతీకరించిన కేర్ ప్లాన్‌లు
- సమస్యలను నివారించడానికి మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దీర్ఘకాలిక పర్యవేక్షణ వ్యూహాలు

మల్టీడిసిప్లినరీ టీమ్ విధానంతో, రోగులకు కేవలం చికిత్స మాత్రమే కాకుండా వారి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పూర్తి వ్యాధి నిర్వహణ లభిస్తుంది.

**ప్రతి రోగితో కనెక్ట్ అయ్యే సంరక్షణ**

ఎసిడిటీ వంటి సాధారణ ఫిర్యాదు అయినా లేదా సంక్లిష్టమైన కాలేయం లేదా పేగు వ్యాధి అయినా, యశోద సోమాజిగూడలోని గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం కరుణతో, పారదర్శకంగా మరియు సరసమైన ధరలో చికిత్స అందించడానికి కట్టుబడి ఉంది.ప్రారంభ గుర్తింపు, సమర్థవంతమైన చికిత్స మరియు రోగులకు వారి ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడంపైనే దృష్టి ఉంటుందనీ అధునాతన సాంకేతికత, నిపుణులైన వైద్యులు మరియు రోగి-మొదటి విధానంతో,యశోద హాస్పిటల్స్ జీర్ణ ఆరోగ్య సంరక్షణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ ప్రపంచ స్థాయి గ్యాస్ట్రోఎంటరాలజీ సేవలను సామాన్యులకు చేరువ చేస్తోందన్నారు.

## మత్తు నిషేదిత పాదార్తాలపై యువత అవగాహన కలిగి ఉండాలి

**- చైల్డ్ సేఫ్టీ, ప్రొటెక్షన్ అవగాహన సధస్సు**
**- ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి**

ఏప్రిల్ 28 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా నిర్వహిస్తున్న "చైల్డ్ సేఫ్టీ, ప్రొటెక్షన్ - సే నో టు డ్రగ్స్ వీక్ " కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయం లో చైర్మన్ జిల్లా కలెక్టర్‌తో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సభకు విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తని, మత్తు పదార్థాల నుండి వారిని దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ యువతను సరైన దారిలో నడిపించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే డ్రగ్స్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ప్రవర్తనలో మార్పులను గమనించి సరైన మార్గదర్శనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు "సే నో టు డ్రగ్స్ " సందేశంతో ర్యాలీ నిర్వహించారు. యువతకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై వివరంగా అవగాహన కల్పించారు. అలాగే



పిల్లల భద్రత, రక్షణకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ పథకాలపై అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ సాంబాశివరావు, తహసీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమిషనర్ ఇ. జోనా, ఎంపీడీఓ వెంకటరమణ, ఎస్ఐ రాజు, విద్యాశాఖ అధికారులు, పోలీస్ శాఖ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, రిసోర్స్ పర్సన్స్, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ కి ఉత్తమ ప్రశంస పురస్కారం

హనుమకొండ ఏప్రిల్ 28 ప్రజా కలం ప్రతినిధి మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల సమీపంలో ఉన్న పాన్ షాప్స్,కిరాణం షాప్స్ నందు విద్యార్థులకు సిగరెట్ లు అమ్ముతున్నారని సమాచారం మేరకు అన్ని పాఠశాలల వద్ద మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ కిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా వేసి సిగరెట్ లు మరియు ఇతర టోబాకో ఉత్పత్తులు అమ్ముతున్న సుమారు 16 మందిని గుర్తించి వారిపైన COTPA టోబాకో ప్రొడక్ట్స్ యాక్ట్ మరియు మైనర్ పిల్లలకు వీటిని అమ్మడం వలన జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి మడికొండ పోలీస్ స్టేషన్ పరిధి లోని పాఠశాలల సమీపంను మొత్తాన్ని



టోభాకో రహిత ప్రాంతంగా చేయడం జరిగింది. ఇది గుర్తించిన తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ యొక్క ముఖ్య విభాగం అయినా ఈగల్ టీమ్ చీఫ్ DGP శ్రీ సందీప్ శాండిల్య IPS గారు శ్రీ పుల్యాల కిషన్ గారి సేవలను గుర్తించి వారికి నగదు పురస్కారం మరియు ప్రశంసా పత్రం గౌరవ నీయులైన వరంగల్ పోలీస్ కమీషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ IPS గారి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మడికొండ ఇన్స్పెక్టర్ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ ఐ పి ఎస్ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గారు ఆధ్వర్యంలో,సెంట్రల్ జోన్ ఐజి దార కవిత సూచన మేరకు ఏసీపీ కాజిపేట్ పింగళి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో హానికర పదార్థాలను పిల్లలకు దూరంగా ఉంచాలనే సంకల్పంతో ఒక గొప్ప కార్యక్రమం ద్వారా పాఠశాలల వద్ద హానికరమైన వాటికి పిల్లలను అందకుండా చేయడం కోసం సిగరెట్ ఇతర టోభాకో పదార్థాల మీద ఉక్కు పాదం మోపడం జరిగింది. భవిష్యత్ లో కూడ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని మడికొండ ఇన్స్పెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ బయోపిక్ లో సాయి పల్లవి తప్ప మరో ఆప్షనే లేదట!

భారతీయ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన గాన కోకిల ఎం.ఎస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌పై ఇండస్ట్రీలో మళ్లీ చర్చలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా సాయి పల్లవిని ఫైనల్ చేసినట్టు వస్తున్న సమాచారం ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మధ్యలో పలు పేర్లు వినిపించినప్పటికీ, మేకర్స్ మాత్రం సాయి పల్లవిని తప్ప మరెవరినీ ఈ పాత్ర కోసం పరిగణనలోకి తీసుకోవడంలేదని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, రాక్‌లైన్ వెంకటేష్ సంయుక్తంగా నిర్మించనున్నారని సమాచారం. జఇటీవల ఈ బయోపిక్ నుంచి సాయి పల్లవి తప్పుకుందనే వార్తలు, అలాగే ఆమె స్థానంలో రుక్మిణి వసంత్‌ను తీసుకున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే ఈ వార్తలన్నింటినీ మేకర్స్ పూర్తిగా ఖండించినట్టు తెలుస్తోంది. ఎం.ఎస్ సుబ్బులక్ష్మి లాంటి గొప్ప వ్యక్తిత్వాన్ని తెరపై ప్రతిబింబించాలంటే సాయి పల్లవి లాంటి నటి అవసరమని టీమ్ గట్టిగా నమ్ముతోందట. ఆమె నటనలో ఉన్న సహజత్వం, క్లాసికల్ లుక్, డెడికేషన్ లాంటి క్వాలిటీస్ ఆమెను ప్రత్యేకంగా నిలబెడతాయని భావిస్తున్నారు. అందుకే ఈ ప్రాజెక్ట్‌లో ఆమెనే కొనసాగిస్తున్నామని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా అక్టోబర్ 2026 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. మొదట ఈ సినిమా త్వరగా స్టార్ట్ అవుతుందని భావించినప్పటికీ, సాయి పల్లవి ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ షెడ్యూల్‌ను వాయిదా వేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఇదే సమయంలో, ఈ పాత్ర కోసం సాయి పల్లవి ప్రత్యేకంగా కర్ణాటక సంగీతంలో శిక్షణ తీసుకుంటోందన్న సమాచారం కూడా సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా అక్టోబర్ 2026 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. మొదట ఈ సినిమా త్వరగా స్టార్ట్ అవుతుందని భావించినప్పటికీ, సాయి పల్లవి ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ షెడ్యూల్‌ను వాయిదా వేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఈ పాత్ర కోసం సాయి పల్లవి ప్రత్యేకంగా కర్ణాటక సంగీతంలో శిక్షణ తీసుకుంటోందన్న సమాచారం కూడా సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ బయోపిక్‌ను తెరకెక్కించనుండటం ఈ ప్రాజెక్ట్‌కు మరో బలంగా మారింది. జెర్సీ వంటి భావోద్వేగభరితమైన సినిమాతో తన కథన శైలిని నిరూపించుకున్న ఆయన, ఎం.ఎస్ సుబ్బులక్ష్మి జీవితాన్ని కూడా అదే స్థాయిలో ఎమోషనల్ గా, నిజాయితీగా చూపిస్తాడనే నమ్మకం ప్రేక్షకుల్లో ఉంది. ఇక సంగీత దర్శకుడు అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించనుండటం కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఒక గొప్ప సంగీత విద్వాంసురాలి జీవితం నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమా కావడంతో మ్యూజిక్ ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించనుంది. మొత్తానికి, సాయి పల్లవి లాంటి ప్రతిభావంతమైన నటి ఈ బయోపిక్‌లో ప్రధాన పాత్ర పోషించడం, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, అనిరుధ్ సంగీతం ఇవన్నీ కలిసివచ్చి ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత ఆసక్తికరంగా మార్చుతున్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, త్వరలోనే మేకర్స్ నుంచి క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.




## అఖిల్ మూవీకి మళ్లీ బ్రేక్.. ఇంకెప్పుడు వచ్చేది?

టాలీవుడ్ లో యంగ్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనే టార్గెట్ తో ముందుకెళ్తున్న అక్కినేని అఖిల్ కు మాత్రం అదృష్టం ఇంకా పూర్తిగా కలిసి రావడం లేదని ఇప్పుడు సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్నాయి. దాదాపు పదేళ్ల క్రితం హీరోగా ఎంట్రీ ఇచ్చిన అఖిల్, ఇప్పటికీ ఒక సాలిడ్ బ్లాక్ బస్టర్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నా.. బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు మాత్రం అందడం లేదు. ఈ నేపథ్యంలో అఖిల్ ఎంతో ఆశలు పెట్టుకున్న తాజా చిత్రం లెనిన్ కు కూడా వరుస అడ్డంకులు ఎదురవుతున్నాయి. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఆ చిత్రం విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతోంది. అయితే ఆ సినిమాకు స్టార్టింగ్ లోనే కొన్ని ఆటంకాలు ఎదురయ్యాయి. మొదట హీరోయిన్ గా ఎంపికైన శ్రీలీల ఒక షెడ్యూల్ కూడా పూర్తి చేసిన తర్వాత, డేట్స్ సమస్యల కారణంగా ప్రాజెక్టు నుంచి తప్పుకుంది. దీంతో ఆమె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను తీసుకున్నారు. ఆ మార్పుల కారణంగా షూటింగ్ కొంత ఆలస్యమైనా, చివరకు పూర్తి అయినట్లు సమాచారం. కానీ అసలు సమస్యలు విడుదల విషయంలో మొదలయ్యాయి. మొదట సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అదే రోజు మరో భారీ చిత్రం పెద్ది విడుదలవుతుందనే ప్రకటనతో, విడుదల తేదీని మే 1కి మార్చారు. అయితే ఆ తేదీకి కూడా సినిమా సిద్ధంగా లేకపోవడంతో, మరోసారి వాయిదా పడింది. రీసెంట్ గా జూన్ 26న లెనిన్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కానీ ఇక్కడ కూడా అఖిల్ కు లక్ కలిసి రాకపోవడం గమనించాల్సిన విషయం. ఎందుకంటే భారీ అంచనాల ఉన్న పెద్ది సినిమాను జూన్ 25న విడుదల చేయనున్నట్లు దర్శకుడు బుచ్చిబాబు ఒక కార్యక్రమంలో వెల్లడించారు. అంటే లెనిన్ కు ఒకరోజు ముందే పెద్ద సినిమా పోటీగా రానుంది. ఇలాంటి పరిస్థితుల్లో లెనిన్ జూలైకి వాయిదా పడే అవకాశం ఉందని టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. హై బడ్జెట్, భారీ అంచనాలతో తెరకెక్కుతున్న పెద్ది వంటి చిత్రంతో పోటీ పడటం లెనిన్ టీమ్ కు రిస్క్‌గా మారే అవకాశం ఉంది. అందుకే విడుదల తేదీని మార్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఎన్నిసార్లు వాయిదా పడుతున్నా.. చివరికి సినిమా విజయం మాత్రం కంటెంట్ పై ఆధారపడి ఉంటుంది. ఎంత ఆలస్యమైనా మంచి కథ, ఆకట్టుకునే ప్రదర్శన ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. మరి అఖిల్ కు ఎంతో కీలకమైన లెనిన్ ఎలాంటి రిజల్ట్ ను సాధిస్తుందో వేచి చూడాలి.



## రాశీ ఖన్నా షాకింగ్ లుక్.. షూలో గన్.. ఫోటో వైరల్!



టాలీవుడ్ బ్యూటీ రాశీ ఖన్నా మరోసారి డిజిటల్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేయడానికి సిద్ధమైంది. ఆమె నటిస్తున్న సరికొత్త మ్యూజికల్ యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ 'లుక్కే' మే 8 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. చండీగఢ్ రాప్ కల్చర్ నేపథ్యంలో సాగే ఈ సిరీస్‌లో రాశీ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన 'గన్ విత్ షూ' ఫోటో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. 'లుక్కే' సిరీస్ ప్రధానంగా చండీగఢ్‌లోని రాప్ మ్యూజిక్ ప్రపంచం చుట్టూ తిరుగుతుంది. ఒక అథ్లెట్ ఎలా రాప్పర్‌గా మారాడు? తన పగను తీర్చుకోవడానికి ఎలాంటి మార్గాలను ఎంచుకున్నాడు? అనేదే ఈ కథ. ఇందులో సంగీతం, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్నాయి. మ్యూజికల్ డ్రామాగా మొదలై క్రైమ్ మరియు డ్రగ్ సిండికేట్ నేపథ్యంలో సాగే ఈ సిరీస్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వబోతోంది. ఈ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా రాశీ ఖన్నా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఒక ఫోటో ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. తన షూలో గన్‌ను దాచి ఉంచిన ఒక పిక్‌ను షేర్ చేస్తూ.. "పైన ప్రశాంతంగా కనిపిస్తూ లోపల ఏదో భారమైన విషయాన్ని మోసే పాత్రలంటే నాకు ఇష్టం" అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక ఇది చూస్తుంటే ఈ సిరీస్‌లో రాశీ కేవలం గ్లామర్ కోసమే కాకుండా, మంచి యాక్షన్ సీన్స్‌లో కూడా ఇరగదీసిందని అర్థమవుతోంది. ఈ సిరీస్‌తో పాపులర్ సింగర్ 'కింగ్' వీజ బద్నాం నటుడిగా పరిచయం అవుతున్నారు. ఆయనతో పాటు శివాంకిత్ సింగ్ పరిహార్, పాలక్ తివారీ, లక్ష్య వీర్ శరణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డెబోజిత్ దాస్ పుర్కాయస్థ మరియు అగ్రిమ్ జోషి క్రియేటర్లుగా వ్యవహరించిన ఈ సిరీస్‌కు హిమాంక్ గౌర్ దర్శకత్వం వహించారు. ఇక ఇద్దరు రాప్పర్ల మధ్య జరిగే వ్యక్తిగత గొడవలు ఈ సిరీస్‌కు మెయిన్ హైలైట్. గతేడాది 'తెలుసు కదా', ఈ ఏడాది 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలతో అలరించిన రాశీ ఖన్నా, ఇప్పుడు ఓటీటీలో కూడా తన సత్తా చాటడానికి రెడీ అయ్యింది. గన్‌తో ఆమె చేస్తున్న ఈ ప్రయోగాలు ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్ ఇస్తున్నాయి. ఇక ఆప్టిమిస్టిక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ సిరీస్, మ్యూజికల్ ఎనర్జీతో పాటు డ్రగ్స్ మరియు క్రైమ్ చుట్టూ సాగే ఇంటెన్స్ డ్రామాగా ఉండబోతోంది. మే 8వ తేదీన అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానున్న 'లుక్కే' సిరీస్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా రాశీ ఖన్నా పోస్ట్ చేసిన ఆ ఇంట్రెస్టింగ్ పిక్ చూశాక, ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో చూడాలని ఆడియన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఇక మ్యూజిక్ ఇష్టపడే వారితో పాటు, యాక్షన్ థ్రిల్లర్స్ కోరుకునే వారికి ఈ వేసవిలో ఇదొక పక్కా ఎంటర్‌టైనర్ అని చెప్పవచ్చు!

## వారణాసి తర్వాత మహేష్ ప్లాన్ అదే!



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కెరీర్‌లో కీలక మలుపు తిరిగే ప్రాజెక్ట్‌గా వారణాసి నిలవబోతోందనే అంచనాలు ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు పూర్తి స్థాయి పాన్ ఇండియా మార్కెట్‌ను టార్గెట్ చేయని మహేష్, ఈ సినిమాతో తన ఇమేజ్‌ను నేషనల్ నుంచి గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లాలని చూస్తున్నారు. ముఖ్యంగా ఎా. ఎా. రాజమౌళి దర్శకత్వం ఈ ప్రాజెక్ట్‌కు భారీ క్రేజ్‌ను తెచ్చిపెడుతోంది. రాజమౌళి సినిమాలకు ఉన్న అంతర్జాతీయ గుర్తింపు దృష్ట్యా, వారణాసి మహేష్ బాబుకు కేవలం సినిమా కాకుండా ఒక కెరీర్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్ట్‌గా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గుంటూరు కారం తర్వాత మూడేళ్ల గ్యాప్ అయితే ఈ జర్నీలో మహేష్ కెరీర్లో మూడేళ్ల గ్యాప్ వచ్చింది. గుంటూరు కారం తర్వాత మహేష్ నుంచి ఇంత పెద్ద గ్యాప్ తీసుకోవడం రిస్క్‌గా కనిపించినా, తర్వాత వస్తుంది రాజమౌళి సినిమా కాబట్టి అది తన మార్కెట్ ను, క్రేజ్ ను, ఫాలోయింగ్ ను పెంచుతుందే తప్పించి ఏ మాత్రం రిస్క్ అనుకోవడానికి లేదు. రాజమౌళి ప్రాజెక్ట్స్‌కు సహజంగానే ఎక్కువ సమయం పడుతుండటంతో, ఈ గ్యాప్‌ను ఫ్యాన్స్ కూడా అంగీకరిస్తున్నారు. అంతేకాదు, సినిమా రిలీజ్ అయ్యే సమయానికి ఈ వెయిటింగ్ పీరియడ్ మరింత ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచే ఫ్యాక్టర్‌గా మారవచ్చు. మూడేళ్లలో మూడు సినిమాలు ఇదిలా ఉంటే వారణాసి తర్వాత మహేష్ బాబు ప్లాన్స్ మరింత యాంబీషస్‌గా కనిపిస్తున్నాయి. మూడేళ్లలో మూడు సినిమాలు రిలీజ్ చేయాలనే టార్గెట్ తో ఆయన ముందుకెళ్తున్నట్టు టాక్. ఇది కేవలం బిజీ షెడ్యూల్ మాత్రమే కాకుండా, మార్కెట్‌ను నిరంతరం యాక్టివ్‌గా ఉంచే వ్యూహంగా భావిస్తున్నారు. వారణాసి తర్వాత మహేష్ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ఓ ప్రాజెక్ట్, అలాగే ఏషియన్ సునీల్ తో మరో సినిమా చర్చల్లో ఉండటం గమనార్హం. ఒకేసారి పలు ప్రాజెక్టులను ప్లాన్ చేయడం ద్వారా గ్యాప్‌లను తగ్గించడమే కాకుండా, విభిన్న జానర్లతో ఆడియన్స్‌ను ఆకట్టుకోవాలని మహేష్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్టులకు ఎవరు దర్శకత్వం వహిస్తారనేది ఇంకా ఫైనల్ కాకపోవడం ఆసక్తిని పెంచుతోంది. భారీ రెమ్యూనరేషన్ డిమాండ్ ఇక రెమ్యునరేషన్ అంశం కూడా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. వారణాసి తర్వాత పెరిగే మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఆయన భారీ పారితోషికం డిమాండ్ చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. వారణాసి సక్సెస్ అయితే, ఆయన మార్కెట్ విలువ భారీగా పెరిగే అవకాశం ఉండటంతో, ఈ హైక్ నిర్మాతలపై బడ్జెట్ ప్రెజర్‌ను పెంచే అవకాశముంది. ఇదే సమయంలో, స్టార్ మార్కెట్ పెరిగితే రికవరీ కూడా అదే స్థాయిలో ఉండే అవకాశం ఉండటంతో, నిర్మాతలు కూడా ఈ రిస్క్‌ను అంగీకరించడానికి అవకాశాలున్నాయి. అయితే ఈ మొత్తం ప్లాన్‌లో అత్యంత కీలకమైంది రాజమౌళితో సినిమా చేసిన తర్వాత వచ్చే ప్రాజెక్టులపై భారీ అంచనాలు ఏర్పడటం సహజం. గతంలో పలువురు స్టార్ హీరోలు ఈ ప్రెజర్‌ను ఫేస్ చేసినప్పటికీ, వాళ్లలో ఎక్కువ మంది ఫ్లాపులనే ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహేష్ తర్వాతి ప్రాజెక్టులు, వాటి ఎంపికపై మరింత జాగ్రత్త వహించాల్సిన అవసరముందని అంతా అభిప్రాయపడుతున్నారు. మరో వైపు మార్కెట్ ఎక్స్‌పాన్షన్ విషయంలో కూడా మహేష్ బాబు స్పష్టమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్టు తెలుస్తోంది. వారణాసి తర్వాత నార్త్ ఇండియా మరియు ఓవర్సీస్ మార్కెట్లపై ఫోకస్ పెంచే అవకాశం ఉంది. రాజమౌళి బ్రాండ్ వల్ల వచ్చే విజిబిలిటీని ఉపయోగించుకుని, తన తర్వాతి సినిమాలను కూడా పాన్ ఇండియా లెవల్‌లో ప్లాన్ చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, వారణాసి మహేష్ బాబు కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా, ఆయన భవిష్యత్ దిశను నిర్ణయించే కీలక ప్రాజెక్ట్‌గా మారనుంది.



# బ్లాక్ ఫిలిం వాహనాలపై కొరడాలి

## ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

సికింద్రాబాద్: ఏప్రిల్ 28: ప్రజా కలం ప్రతినిధి

సిటీలో కార్లకు ఉన్న టింటెడ్ గ్లాస్ (బ్లాక్ ఫిలిం) తొలగించడమే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీస్ లు డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. బేగంపేట ట్రాఫిక్ పోలీసులు హెచ్‌పిఎస్ అవుట్‌గేట్, రసూల్‌పురా, సిటిఓ జంక్షన్, బోయిన్ పల్లి వంటి అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలలో ఈ తనిఖీలు చేపట్టినట్లు




తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ ఆదేశాలు, ట్రాఫిక్-I డీసీపీ కే. రాహుల్ రెడ్డి సూచనలు, మల్కాజ్‌గిరి అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్ సమక్షంలో నగర ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనదారులు తమ కార్లకు ఉన్న బ్లాక్ ఫిలింలను వెంటనే తొలగించు కోవాలని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలలో టింటెడ్ గ్లాస్‌లు ఉన్న సుమారు 150 వాహనాల యజమానుల పై కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. బ్లాక్ ఫిలింలతో పాటు శబ్ద కాలుష్యం కలిగించే సైలెన్సర్లు, నంబర్ ప్లేట్ నిబంధనల ఉల్లంఘన, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులో ఇటువంటి తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. జానకి రాముడు, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇ. హరీష్ గౌడ్, శివరాజ్, అశోక్ రెడ్డి, దేవిదాస్, సతీష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# "తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్కకు అరుణ నివాళి"

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 28.
తెలంగాణ మట్టిలో మొలిచిన స్వర సిరి నువ్వే,
పల్లె పొలిమేరల్లో పలికిన పాటల తార నువ్వే,
బతుకుల బాటలో వెలుగునిచ్చిన దీపస్తంభం
మన బెల్లి లలితక్క,
నీ జ్ఞాపకం శాశ్వతం...
జయంతి వేళ ఇది జ్ఞాపకాల జల్లు,
నీ గానం వినిపిస్తే గుండెలో తీయని నొప్పి,
కన్నీటి చుక్కల్లో కూడా గర్వం మెదిలేలా
నీ స్వరం మనలో జీవిస్తుంది...
పాటలలో పలికిన ప్రజల గాథలు,
పల్లె బాధలకు పలుకరించిన ఓదార్పు,
నీ గళం వినిపిస్తే చాలు
మట్టికే మానవత్వం వచ్చినట్టుంది...
గాన కోకిలగా గానం చేసిన ప్రతి స్వరం
ఉద్యమానికి ఊపిరిగా మారింది,
నీ పాట ఒక పిలుపై,
నీ గానం ఒక పోరాట జ్యోతి...
పూదోటలో పూసిన పువ్వులా నీ పాటలు,
కాలాన్ని దాటి మనసుల్లో నిలిచాయి,
తరతరాలకు మార్గదర్శకంగా నిలిచే
నీ జ్ఞాపకం ఒక చిరస్థాయి చరిత్ర...
బెల్లి లలితక్క..
నీ పేరు వినగానే గుండె గర్వంతో నిండిపోతుంది,
నీ గానం వినగానే జీవితం గీతంలా మారుతుంది,
నీ జయంతి రోజు మా వందనాలు అర్పణ...
తెలంగాణ తల్లి ఒడిలో
నిత్యం మార్మోగే స్వరమే నువ్వు,
పాటల కోకిలగా పుట్టి
చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన అమర గాత్రం...
నీ పాటల ప్రతిధ్వని ఎప్పటికీ ఆగదు,
నీ జ్ఞాపకం ఎప్పటికీ మసకవదు,
గాన కోకిల బెల్లి లలితక్క
నీకు మా హృదయ పూర్వక వందనాలు.



**మహమ్మద్ సుల్తాన ఉమర్**
సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు &
సామాజిక ప్రజాసేవకురాలు.

### రికార్డ్ స్థాయిలో తెలంగాణ ఎక్సైజ్

# ఆదాయం రూ.44,557 కోట్లు

హైదరాబాద్ : తెలంగాణ ఎక్సైజ్ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో మొత్తం రూ. 44,557 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో మద్యం అమ్మకాల ద్వారా రూ. 40,209 కోట్లు, లైసెన్స్ ఫీజులు, బార్ల ద్వారా మిగిలిన ఆదాయం సమకూరింది. రాష్ట్ర చరిత్రలో ఈ స్థాయి ఆదాయం రావడం ఇదే మొదటిసారి. ఇది గత ఏడాదితో పోలిస్తే సుమారు 7% వృద్ధిని సూచిస్తోంది.

2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ ఆదాయం ముఖ్యాంశాలు
మొత్తం ఆదాయం: ?44,557 కోట్లు (మద్యం అమ్మకాలు + లైసెన్స్ ఫీజులు). మద్యం అమ్మకాల ఆదాయం: 40,209 కోట్లు (382.91 లక్షల కేసుల లిక్కర్, 387.34 లక్షల కేసుల బీరు అమ్మకాలు). వ్యాపారం: 2024-25లో ?37,487 కోట్లుగా ఉన్న ఆదాయం, 2025-26లో 7 శాతం పెరిగింది. దుకాణాల దరఖాస్తులు/ఫీజులు: వైన్స్ మరియు బార్ల లైసెన్స్ ఫీజుల ద్వారా సుమారు ?5,189 కోట్ల వరకు అదనపు ఆదాయం వచ్చింది. డిసెంబర్ అమ్మకాలు.. డిసెంబర్ నెలలోనే రికార్డు స్థాయిలో 5,051 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో 20,859 కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయం, కేవలం ఏడు సంవత్సరాల్లో రెట్టింపునకు పైగా పెరిగి రూ. 40 వేల కోట్ల మార్కును దాటడం విశేషం.

# 1970 తర్వాత రాజ్యసభలో బీజేపీ మెజార్టీ




న్యూఢిల్లీ : దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 50 ఏళ్ల వరకు దేశాన్ని కాంగ్రెస్ పాలించింది. దీంతో ఆ పార్టీకి లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ ఉండేది అందుకే రాజ్యాంగాన్ని చాలాసార్లు సవరించింది. అయితే 1970 తర్వాత రాజ్యసభలో ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ లేదు. కానీ ఇన్నేళ్ల తర్వాత లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ దిశగా బీజేపీ పావులు కదుపుతోంది. తాజాగా బీజేపీ కొట్టిన దెబ్బకు రెండు పిట్టలు పడ్డాయి. ఒకటి ఆప్ పార్టీ దెబ్బతినగా, మరోవైపు బీజేపీ రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ దిశగా కదులుతుంది. ఇది 2029 ఎన్నికలకు ముందస్తు రాజకీయ మలుపుగా మారింది. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్‌కు రాజ్యసభలో పది మంది ఎంపీలు ఉన్నారు. వీరిలో ఏడుగురు ఎంపీలు రెండు రోజుల క్రితం ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా వారు బీజేపీలో చేరారు. పార్టీ వ్యవస్థాపకులైన రాఘవ్ చద్దా నేతృత్వంలో జరిగింది. చద్దా ఉపనేత పదవి నుంచి తొలగించబడిన తర్వాత రాజీనామా చేసి, మరో ఆరుగురిని కూడా తీసుకెళ్లాడు. ఇది పార్టీ ఫిరాయింపు కాదని పూర్తి విలీనం' అని ప్రకటించారు. ఇప్పుడు ఆప్‌కు ముగ్గురు ఎంపీలు మాత్రమే మిగిలారు. ఇందులో ఇద్దరు పంజాబీలురాజ్యసభలో మొత్తం 245 సీట్లు ఉన్నాయి. 123 సీట్లు ఉంటే సంపూర్ణ మెజారిటీ ఉన్నట్లు బీజేపీకి నవంబర్ నాటికి 113 సీట్లు వస్తాయి. తాజాగా బీజేపీలో చేరిన ఆప్ ఎంపీలు కలుపుకుంటే బీజేపీ బలం 120కి చేరుతుంది. మెజారిటీకి మూడు సీట్లు అవసరం ఉంటుంది. మిత్రపక్షాలతో కలిపి 155 సీట్లు బీజేపీకి ఉంటాయి. విపక్షాలు కేవలం 90 సీట్లకు పరిమితం అవుతాయి. 1970 తర్వాత సొంత బలంతో మెజారిటీ సాధించే ఏకైక పార్టీగా బీజేపీ నిలుస్తుంది. పంజాబ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికల ముందు ఆప్‌కు తాజా పరిణామం పెద్ద దెబ్బ. ఎంపీల విలీనం పార్టీ ఐక్యతను దెబ్బతీసింది. బీజేపీకి లోక్‌సభలో 240 సీట్లతో మెజారిటీ ఉంచుకుంటూ, రాజ్యసభలో కూడా ఆధిపత్యం సాధిస్తోంది. ఇది సంపూర్ణ కూర్పు, మార్పులు, చేర్పుల ద్వారా 2029కు మార్గం సుగమం చేస్తుంది. ఆప్‌లో అసంతృప్తి, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు కీలక కారణాలు. బీజేపీ రాజ్యసభ మెజారిటీతో కీలక బిల్లులు సులభంగా ఆమోదం పొందుతాయి. ఆప్ పంజాబ్‌లో బలహీనపడుతుంది. ఇది జాతీయ రాజకీయాల్లో బీజేపీ డామినెన్స్‌ను బలోపేతం చేస్తుంది. ప్రతిపక్షాలకు కొత్త సవాల్‌గా మారుతుంది.

### బెంగళూరులో స్టాండప్ కమెడియన్ షోలో జరిగిన

# పరిణామాన్ని ఖండిస్తున్నాం

## చౌకబారు ప్రచారం కోసం కొందరు స్టాండప్ కమెడీయన్లు సమాజ శ్రేయస్సును పణంగా పెడుతున్నారు

### వారిపై చట్టపరంగా ముందుకు వెళ్ళాలి తప్పించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదు

### కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ప్రవర్తించవద్దు : పల్లా శ్రీనివాస్ రావు

అమరావతి : బెంగళూరులో స్టాండప్ కమెడియన్ శరత్ ఉదయ్ షో సందర్భంగా చోటుచేసుకున్న సంఘటనను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. ఏదైనా అంశంపై అభ్యంతరాలు ఉంటే, ప్రజాస్వామ్యబద్ధంగా చట్టపరమైన మార్గాల్లో పోరాడాలి. నిబంధనల ప్రకారం ఫిర్యాదులు చేయాలి తప్ప, ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదు. ఆవేశంతో వ్యవహరించడం వల్ల అసలు సమస్య పక్కదారి పట్టి, సమాజానికి తప్పుడు సందేశం వెళ్లే ప్రమాదం ఉంది. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, సహనంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరు. భావోద్వేగాలకు లోనై పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ప్రవర్తించవద్దు. ఇటువంటి వివాదాస్పద వ్యక్తుల ఉచ్చులో పడి పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించవద్దని రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ క్యాడర్‌ను హెచ్చరిస్తున్నాను. ఏదైనా అభ్యంతరకరంగా ఉంటే చట్టపరమైన చర్యల ద్వారానే వారికి బుద్ధి చెప్పాలి. రాత్రికి రాత్రే ఫేమస్ అవ్వాలనే పిచ్చితో, భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో సమాజ శ్రేయస్సును దెబ్బతీసేలా కొందరు జోకులు వేయడం అక్షంతవ్యం. కేవలం వ్యూస్ కోసం, వ్యక్తిగత ప్రచారం కోసం రాజకీయ నేతలను లేదా వ్యవస్థలను కించపరుస్తూ ఉద్రిక్తతలు సృష్టించడం కొందరు స్టాండప్ కమెడియన్ల పేరుతో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. కామెడీ అనేది వినోదం పంచాలి కానీ, విద్వేషం కాదు. లేనిపక్షంలో రాజ్యాంగం కల్పించిన చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

# వంట నూనెల ధరలకు రెక్కలు



న్యూఢిల్లీ : ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఇప్పటికే తీవ్ర ప్రభావం చూపాయి. ఆయా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగుతుండడంతో ప్రపంచ దేశాల ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం వల్ల గ్లోబల్ సరఫరాలో సమస్యలు ఎదురవుతున్నాయి . యూరప్, ఆసియా దేశాలకు హార్ముజ్ జలసంధి కీలక మార్గంగా ఉండటం వల్ల అక్కడ రవాణా అంతరాయం ఏర్పడితే ఇంధన సరఫరా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. దీనివల్ల ఆయిల్ ధరలు పెరగడమే కాకుండా, పరోక్షంగా అనేక నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం పడుతోంది. ఇంతకీ ఏయే వస్తువుల ధరలు పెరుగుతాయంటే? ఇరాన్ ఆధీనంలో ఉన్న హార్మోజ్ జలసంధి విషయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిని ఇరాన్ దేశం మూసివేత లేదా రవాణా పరిమితులు విధించిన విషయం తెలిసిందే. ఇక్కడి నుంచి నౌకలు ప్రయాణించాలంటే టోల్ చెల్లించి రావడంతో ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా కొన్ని దేశాలకు ఇంధన సరఫరా అయ్యే నౌకలపై టోలు ఫీజు వసూలు చేస్తుండడంతో ఆ దేశాలతో సంబంధం ఉన్న భారత్ పై ప్రభావం పడుతోంది. ఇంధన కొరత కారణంగా ఇండోనేషియా, మలేషియా వంటి దేశాల్లో పామాయిల్ ఉత్పత్తి తగ్గినట్లు పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ రెండు దేశాలు ప్రపంచంలోనే అతిపెద్ద పామాయిల్ ఉత్పత్తిదారులు కావడంతో అక్కడ ఉత్పత్తి తగ్గితే అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. భారతదేశంలో వినియోగించే వంటనూనెల్లో సుమారు 40 శాతం పామాయిల్ వాటా ఉంది. ఇది తక్కువ ధరలో అందుబాటులో ఉండటం వల్ల విస్తృతంగా వినియోగంలో ఉంది. అయితే సరఫరా తగ్గడంతో పామాయిల్ ధరలు పెరిగితే దాని ప్రభావం నేరుగా సామాన్య ప్రజలపై పడుతుంది. వంటనూనెల ధరలు పెరగడం వల్ల గృహ వ్యయాలు గణనీయంగా పెరిగే ప్రమాదం ఉంది. ఇది కేవలం వంటనూనెలకే పరిమితం కాకుండా అనేక ఫుడ్ ఉత్పత్తులపై ప్రభావం చూపనుంది. పామాయిల్‌ను అధికంగా ఉపయోగించే చిప్స్, బేకరీ ఐటమ్స్, ఐస్ క్రీమ్స్, చాక్లెట్లు వంటి ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల ధరలు పెరగనున్నాయి. ఇప్పటికే ద్రవ్యోల్బణం భారంతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు ఇది మరింత భారంగా మారే అవకాశం ఉంది. అదే విధంగా పామాయిల్ ఆధారంగా తయారయ్యే సబ్బులు, కాస్మోటిక్స్ మరియు ఇతర పర్సనల్ కేర్ ఉత్పత్తుల ధరలు కూడా పెరగనున్నాయి. తయారీ ఖర్చులు పెరగడంతో కంపెనీలు ఈ భారాన్ని వినియోగదారులపై మోపే అవకాశముంది. దీంతో రోజువారీ అవసరాల ఖర్చు మరింత పెరిగే పరిస్థితి కనిపిస్తోంది. యుద్ధ ప్రభావం కేవలం ఇంధన రంగానికే పరిమితం కాకుండా, ఆహార, వినియోగ వస్తువులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల వరకు విస్తరిస్తోంది. సరఫరా గొలుసులు సవ్యంగా కొనసాగకపోతే ద్రవ్యోల్బణంమరింతపెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ దిగుమతులు, నిల్వలు పెంపు వంటి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉంది.

# మంగ్లీ చుట్టూనే కథంతా..

హైదరాబాద్ : తన గాత్రంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గాయని మంగ్లీ, ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక నేరారోపణల సుడిగుండంలో చిక్కుకున్నారు. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, మైక్రోఫైనాన్స్ స్కామ్ పేరుతో వందల కోట్ల రూపాయల మోసం జరిగిన వ్యవహారంలో బాధితులు అందరూ ఆమె వైపే వేళ్లు చూపిస్తున్నారు. ఈ వ్యవహారంలో బాధితుల పక్షాన నిలబడిన గిరిజన జేఏసీ నాయకులు నేరుగా మంగ్లీనే అంతా చేసిందంటున్నారు. ఈ భారీ స్కామ్‌లో ప్రధాన నిందితుడు రమావత్ మధుతో కలిసి మంగ్లీ ప్రత్యక్షంగా భాగస్వామి అయ్యారని ప్రధానంగా ఆరోపణలు వస్తున్నాయి. వందల కోట్ల రూపాయల మైక్రోఫైనాన్స్ కుంభకోణంలో అమాయక గిరిజనులను, సామాన్యులను పెట్టుబడుల పేరుతో నమ్మించి మోసం చేశారని, ఇందులో మంగ్లీ పాత్ర కేవలం ప్రచారానికే పరిమితం కాలేదని, ఆమె ప్రమేయం లోతుగా ఉందని ఆరోపిస్తున్నారు. .ఆరోపణలు మొదలైన కొత్తలో మంగ్లీ స్పందించిన తీరు కూడా అనుమానాలకు తావిస్తోంది. స్వయంగా డీజీపీని, కమిషనర్‌ను కలిసి తనకు సంబంధం లేదని ఫిర్యాదు చేయడం గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు ఉందని బాధితులు విమర్శిస్తున్నారు. తన సోదరుడిని ఈ కేసు నుంచి తప్పించేందుకు ఆమె తనకున్న పలుకుబడిని వాడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ స్కామ్ కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాలేదని తెలుస్తోంది. కర్ణాటకకు చెందిన ఒక మాజీ మంత్రి మనవడి వద్ద కూడా సుమారు రూ. 80 లక్షల వరకు వసూలు చేశారని ఆరోపణలు వస్తున్నాయి. సినిమా సెలబ్రిటీ హోదాను అడ్డుపెట్టుకుని, నమ్మశక్యం కాని లాభాలు చూపిస్తూ ప్రజల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. బాధితులంతా మంగ్లీపై వ్యక్తిగత పగతో కాకుండా, తమ డబ్బు పోయిందనే ఆవేదనతోనే రోడ్డెక్కుతున్నారు. మంగ్లీ తన పాటల ద్వారా సంపాదించుకున్న కీర్తి ప్రతిష్టలు ఇప్పుడు మసకబారుతున్నాయి.

# హిజ్రా దారుణ హత్య

తాడిపత్రి : తాడిపత్రిలో దారుణం జరిగింది. హిజ్రాల మధ్య గ్యాంగ్ వార్ చెలరేగి హిజ్రా మల్లిక దారుణహత్యకు గురయింది. దుండగులు కిడ్నాప్ చేసి.. హత్య చేసి.. రైలు పట్టాలపై పడేసారు. తాడిపత్రి మండలం చల్లావారిపల్లి వద్ద ఘటన జరిగింది. హిజ్రా కిడ్నాప్ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. మల్లికను హిజ్రాలు ఆటోలో కిడ్నాప్ చేసారు. తాడిపత్రిలో నెలకొన్న గ్యాంగ్ వార్ లో భాగంగానే హిజ్రా హత్యగా పోలీసులు భావిస్తున్నారు. తాడిపత్రి పోలీసు స్టేషన్ ఎదుట మల్లిక మృతదేహంతో హిజ్రాలు ధర్నా నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

# టీడీపీ ఎమ్మెల్యే అనుచరులపై కేసు

కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు అనుచరులపై కేసు నమోదు అయింది. గండబోయినపల్లె టోల్ గేట్ సిబ్బందిపై దాడి చేసిన ఘటనపై వాయల్పాడు పోలీసులు కేసు నమోదు చేసారు. టోల్ గేట్ మేనేజర్ రవి ఇచ్చిన ఫిర్యాదుపై ఆదివారం రాత్రి 9 గంటలకు ఎఫ్. ఐ.ఆర్ నమోదు చేసారు. వాయల్పాడు పి.ఎస్ లో 51/2026 కేసు నమోదు చేసారు. టోల్ గేట్ మేనేజర్ రవి, మహిళ సిబ్బంది శ్రీలత పై దాడి చేసినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు.

### ఎడ్లపాడు మండలం జగ్గాపురం చెరువులో

# ఇద్దరు విద్యార్థులు మృతి

చిలకలూరిపేట : చిలకలూరిపేట నియోజకవర్గం లోని లోని ఎడ్లపాడు , బోయపాలెం కు చెందిన ఇంటర్మీడియట్, ఏడోవ తరగతి చదువుతున్న విద్యార్థులుమృతి చెందిన విద్యార్థుల యొక్క చెప్పులు చెరువు ఒడ్డు మీద ఉండే సరికి అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు జగ్గాపురం చెరువుకు విద్యార్థులు ఈతకు వెళ్లారా, చేపలు పట్టేందుకు వెళ్లారా అనేది తెలియాల్సి ఉందిఆదివారం సాయంత్రం అయినా విద్యార్థులు ఇంటికి తిరిగి రాకపోయేసరికి అనుమానం వ్యక్తం చేసి పోలీసులకు సమాచారం ఇచ్చిన తల్లిదండ్రులుసంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోలీసులు దర్యాప్తు ప్రారంభించిన ఎడ్లపాడు పోలీసులు ...పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా

## తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్

వరంగల్ : భారత రాష్ట్ర సమితి పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాల సముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పార్టీ జెండాను మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ ఏకం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీలో ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలి దానాలు అయితే ఈరోజు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల బలిదానం అవుతుందని స్వరాష్ట్ర పాలనలో కాకుండా సమైక్య పాలనలో ఉన్నట్టు రేవంత్ రెడ్డి పాలన ఉందని అన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఇంధన కోరత

రంగారెడ్డి : రాజేంద్రనగర్, శంషాబాద్ గండిపేట్,పలు ప్రాంతాలలో పెట్రోల్ కష్టాలు ప్రజలను వేధిస్తున్నాయి. ఎక్కడ చూసిన పెట్రోల్ బంకుల్లో నోస్టార్ బోర్డులు కనిపించడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు ఎదురవుతుంది. గత రాత్రి నుండి పెట్రోల్ బంకులలో పెట్రోల్ లేకపోవడంతో బంకులను మూసివేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొన్ని బంకులలో పెట్రోల్ అందుబాటులో ఉండడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకుల వద్ద బారులు తిరుతున్నారు

# మేడిపల్లి పరిధిలో వరుస చోరీలు

### - ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి దోపిడీ

మేడ్చల్ : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా రెండు చోరీ ఘటనలు వెలుగుచూసి స్థానికులను ఆందోళనకు గురిచేశాయి. గుర్తు తెలియని దొంగలు ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదు, విలువైన వస్తువులను దోచుకెళ్లిన ఘటనలు నమోదయ్యాయి. మొదటి ఘటనలో చెంగిచెర్ల ఆర్టీసీ కాలనీలో నివసిస్తున్న పల్సం కార్తీక్ కుమార్ (26) తన తల్లితో కలిసి ఏప్రిల్ 25న స్వగ్రామానికి వెళ్లగా, ఏప్రిల్ 26 ఉదయం పొరుగువారి ద్వారా ఇంటిలో చోరీ జరిగినట్లు సమాచారం అందింది. ఇంటికి చేరుకున్న అతను ప్రధాన తలుపు తాళాలు పగులగొట్టబడ్డాయని గమనించాడు. బెడ్‌రూమ్‌లోని బీరువా నుండి సుమారు 20 తులాల వెండి, 5 గ్రాముల బంగారు ఉంగరం, 43 అంగుళాల ఎంఐ టీవీ, నగదు రూ. 18,000 దొంగిలించబడినట్లు గుర్తించారు. రెండో ఘటనలో పర్వతాపూర్‌లో నివసిస్తున్న ఆకుల మధుసూదన్ (41) ఏప్రిల్ 24న బంధువుల మరణ కార్యక్రమానికి వెళ్లి, ఏప్రిల్ 26న తిరిగి వచ్చాడు. ఇంటి వెనుక తలుపు పగులగొట్టబడి ఉండగా, లోపల సామగ్రి అస్తవ్యస్తంగా కనిపించింది. బెడ్‌రూమ్ అల్మారాలు తెరిచి, సుమారు 30 తులాల వెండి ఆభరణాలు దొంగిలించబడ్డాయి. ఈ రెండు ఘటనలపై బాధితులు ఫిర్యాదు చేయడంతో మేడిపల్లి పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగలను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రాంతంలో వరుస చోరీలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

# ఫ్యాబ్రిక్ షెడ్లో మంటలు

### - సమయానికి స్పందించిన ఫైర్ సిబ్బంది

మేడ్చల్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాయత్రి నగర్లో గల సాయి సత్య ఫ్యాబ్రిక్ షెడ్లో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు ఒక్కసారిగా చెలరేగి షెడ్ను కమ్మేశాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, ఒక ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు.

# ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన బోర్ వెల్ బండి

నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంలో ఆర్టీసీ బస్సును బోర్ వెల్ వాహనం ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. సంగారెడ్డి నుండి గజ్వేల్ వైపు వెళ్తున్న బస్సు నర్సాపూర్ బస్టాండ్లోకి ప్రవేశిస్తుండగా, హైదరాబాద్ నుండి వస్తున్న బోర్ వెల్ వాహనం బస్సు పక్క భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.



## రాయపోల్ మాజీ ఎంపీటీసీ దత్తారెడ్డి మృతి బాధాకరం : దరువు అంజన్న.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 28.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మాజీ ఎంపీటీసీ దత్తారెడ్డి గుండెపోటుతో మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక సలహాదారులు దరువు అంజన్న తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన రాయపోల్ మండల కేంద్రంలోని దత్తారెడ్డి నివాసానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 1995 సంవత్సరంలో రాయపోల్ తొలి ఎంపీటీసీగా గెలుపొంది ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించిన నాయకుడిగా దత్తారెడ్డి నిలిచారని గుర్తు చేశారు. తాను చిన్నప్పటి రోజుల్లో రాయపోల్ గ్రామంలో చదువుకునే సమయంలో దత్తారెడ్డి మంచి ప్రోత్సాహం అందించేవారని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో అందరినీ కలుపుకుపోయి, సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా కృషి చేసిన వ్యక్తి దత్తారెడ్డి అని కొనియాడారు. ఇలాంటి నిస్వార్థ ప్రజాసేవకుడి మృతి రాజకీయాలకు, సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. దత్తారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, దత్తారెడ్డి కుటుంబ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలి - శివకృష్ణ

### -మెరుగు శివకృష్ణ చొరవతో దివ్యాంగురాలికి ఆర్టిఫిషియల్ రైట్ హ్యాండ్

కూకట్ పల్లి, ఏప్రిల్ 28, ప్రజా కలం ప్రతినిధి:

కుత్బుల్లాపూర్‌కు చెందిన ఆశ అనే మైనారిటీ యువతి పుట్టుకతోనే కుడి చెయ్యి చిన్నగా ఉండటంతో చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవిస్తోంది. రోజువారీ పనుల్లో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న ఆమెకు సహాయం అందించేందుకు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్




సెక్రటరీ మెరుగు శివకృష్ణ కీలక పాత్ర పోషించారు. సమస్య తెలుసుకున్న వెంటనే స్పందించిన శివకృష్ణ, భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రం ట్రస్ట్‌ను సంప్రదించి ఆశకు ఆర్టిఫిషియల్ రైట్ హ్యాండ్ అందేలా చర్యలు తీసుకున్నారు. శివకృష్ణ చొరవతో జరిగిన ఈ సహాయం వల్ల ఆశ జీవితంలో కొత్త వెలుగు కనిపించింది. ఆమె రోజువారీ పనులు సులభంగా చేసుకునే పరిస్థితి ఏర్పడింది. హాఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఇంకా ఇలాంటి అవసరంలో ఉన్నవారు చాలామంది ఉన్నారని, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగ మహిళలకు విద్య, ఉపాధి, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా దాతలు ముందుకు వస్తే అశ పెళ్లికి ఆర్థిక సాయం చేయవలసిందిగాహా వికలాంగుల అందరి తరపున మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలోహాభారత్ వికాస్ కేంద్రం ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర మరియు కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్టు నాగరాజు, జినుక రఘు, సంధ్య , టెక్నీషియన్ రఘు, మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారి మహా యజ్ఞంలో పాల్గొన్న కృష్ణారావు దంపతులు

కూకట్ పల్లి, ఏప్రిల్ 28, ప్రజా కలం ప్రతినిధి:

శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించేటటువంటి శ్రీ గరుడ, హనుమద్ మూర్తి స్థాపన ప్రయుక్త పాంచాహ్నిక అష్ట కుండాత్మక శ్రీ రామాయణ మహా యజ్ఞ కార్యక్రమములో భాగంగా ఈరోజు నారసింహా ఇష్ఠి మరియు నారసింహా మండల పూజ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు, ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాసరావు (తులసి రావు)దంపతుల తో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు దంపతులు.



# అందరూ స్వశక్తితో ఎదగాలి

### -కుందనపల్లి కిన్నెర కృష్ణ



గజ్వేల్:28 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ఒకటో వార్డులోని కప్ప మల్లేష్ నవనీత ల నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి కోట్యల గ్రామ రెండో వార్డు మెంబర్ కుందనపల్లి కిన్నెర కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ కష్టపడి పని చేయాలని స్వశక్తితో ఎదగాలని అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. కొత్త ఇంట్లోకి అడుగుపెడుతున్న గృహ యజమానులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన గృహం ఆ కుటుంబానికి ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను చేకూర్చాలని, అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం నవీన్ కుమార్, మాదారం మహేష్, యువన్, బంధుమిత్రులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మంతూర్ గ్రామంలో నూతన జల్లి యంత్రం ప్రారంభం.

### రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : గొల్లపల్లి కనకయ్య.



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 28.

రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో మంగళవారం నూతన వడ్ల నూర్పిడి (జల్లి) యంత్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంతూర్ గ్రామంలో ఈ నూతన జల్లి యంత్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. వడ్లు నూర్పిడి ప్రక్రియను సులభతరం చేయడంలో ఈ జల్లి యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహమ్మద్ పర్వేజ్, ఏపీఎం యాదగిరి, సీసీ నాగరాజు, ఉప సర్పంచ్ సంతోష్, ఏఎంసీ డైరెక్టర్ పట్నం యాదగిరి, సీఏ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి



గజ్వేల్:28 ఏప్రిల్
( ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి మమతా, మరియు కృష్ణ లీల, సులోచన, రాజు, కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆత్మ కమిటీ డైరెక్టర్లు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు8

# అంగడిపేట హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు

### హనుమాన్ స్వామిని దర్శించుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్



గజ్వేల్:28 ఏప్రిల్
( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో ఎంతో ప్రసిద్ధిగాంచిన అతిపురాతన మైన అంగడిపేట ఆంజనేయస్వామి దేవాలయం, దాదాపు 200 సంవత్సరాల పూర్వం గజ్వేల్ లో వెలసిన అంగడిపేట హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సహకారంతో నూతనంగా మరకత లింగేశ్వర శివ పంచాయతన సహిత నవగ్రహ యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.

మంగళవారం హనుమాన్ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, ఎంతో పురాతన ఆలయం అంగడిపేట హనుమాన్ దేవాలయం అతి సుందరంగా తీర్చిదిద్దుకొని నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారని నిర్వాహకులను అభినందిస్తూ ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని దైవనామస్మరణలతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పురోహితులు విఠల మురళి మోహన్ శర్మ, నాయకులు ఏంబరి రామచంద్రం, హనుమంత్, దుబగుంట లక్ష్మణ్, కైలాస ప్రశాంత్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# డ్రైవర్ నిర్లక్ష్యం 18 మందికి గాయాలు

### - లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు - డ్రైవర్ కండక్టర్గా ఒక్కరే డ్యూటీ అతివేగంగా నడపడం వల్ల ఈ ప్రమాదం అంటున్న ప్రయాణికులు

మెదక్ ఏప్రిల్ 28(ప్రజాకలం ప్రతినిధి) డ్రైవర్ నిర్లక్ష్యం వలన 18 మందికి గాయాలు, లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు డ్రైవర్, డ్రైవర్ కండక్టర్గా



ఒక్కరే డ్యూటీ చేయడం, అతివేగంగా నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగిందంటున్న ప్రయాణికులు. వివరాల్లోకి వెళ్తే మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రమైన కొల్చారం ప్రధాన రహదారిపై ముందు వెళ్తున్న వడ్ల లోడు లారీని వెనుక వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 18 మంది ప్రయాణికులు గాయాల పాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బోధన్ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు సికింద్రాబాద్ నుంచి బోధన్ వెళుతుండగా మార్గమధ్యలో కొల్చారం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు సమీపంలో ఎదురుగా వెళ్తున్న వడ్లల్లోడు లారీని వెనకవైపు నుంచి డి కొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న మెదక్ ఎల్లారెడ్డి బోధన్ ప్రాంతాలకు చెందిన 18 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉంది. నాలుగు 108 వాహనాల సహాయంతో క్షతగాత్రులను మెదక్ జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

గజ్వేల్ :28 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రజ్ఞాపూర్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, గుర్తింపు సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, అలాగే 11 శాతం పీఆర్సీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్ర పటాలకు ఆర్టీసీ కార్మికులతో కలిసి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే పార్టీ అని ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరికలు నెరవేరుస్తూ వారికి తగిన ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్, సారిక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## చెత్త సేకరణ వాహనాలను వెంటనే మరమ్మతు చేయాలి - టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి

గజ్వేల్:28 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ వాహనాలు కొన్ని నిరుపయోగంగా ఉన్నాయి వాటిని కొంత మంది కౌన్సిలర్స్ తో కలిసి పరిశీలించిన టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ వాహనాలు కొన్ని చిన్న చిన్న రిపేర్లకు పరిమితమయ్యాయని వాటిని వెంటనే మరమ్మతు చేసి వాడుకలోకి తీసుకురావాలని కోరారు, మున్సిపాలిటీలో అక్కరకు రాని వాటికి ఖర్చులు ఏదేచ్ఛగా చేస్తూ నిత్యం అవసరం ఉండేవాటిని పక్కన పెట్టడం భావ్యం కాదని మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, కాముని మురళి, రొట్టెల శ్రీనివాస్, నాయకులు మన్నె వెంకటేశం, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు





# కళ్యాణం కమనీయం

## ఘనంగా రంగంపేట రంగనాయక స్వామి కళ్యాణం

మెదక్ ఏప్రిల్ 28 (ప్రజాకలం ప్రతినిధి) కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో కొలువైన శ్రీ భూనీలా సమేత రంగనాయక స్వామి పంచాహ్నిక కళ్యాణ, రథోత్సవ వేడుకలు గత మూడు రోజుల నుంచి వైభవంగా కొనసాగుతూ వస్తున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా మూడవరోజు మంగళవారం స్వామి వారి కళ్యాణం కమనీయంగా సాగింది. ఆలయ మంటపంలో రంగనాయక



స్వామి,లక్ష్మీదేవి,భూదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వేద పండితులు విచ్చేసి కళ్యాణ వేడుకలను వేదమంత్రోచ్ఛరణల మధ్య,భక్తుల గోవింద నామాలతో వేడుకలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకి స్వామివారికి భక్తులు ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. రాత్రి స్వామివారికి భక్తులు హనుమంత వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగె స్వర్ణలత విజయ్ కుమార్,ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు బండి పోచయ్య, బొద్దుల వెంకటనారాయణ, భక్తులు కామిని శ్రీనివాస్ ,కామిని ప్రభాకర్, బొద్దుల రమేష్ బాబు, ఊరడి విజయ్ ప్రకాష్, బొగ్గుల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**- చేస్తున్న వైద్య సేవల గురించి రోగులను, డాక్టర్లను, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు**

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 28: ( ప్రజా కలం):

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చెకప్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ప్రతి రోజు ఇన్‌పేషెంట్స్, ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్‌లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నెల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.




## చింతల్ సర్కిల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాక సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్.



ప్రజాకాలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి).

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని చింతల్ సర్కిల్ పరిధిలో గల చింతల్, రంగారెడ్డి నగర్, రోడా మేస్త్రి నగర్, మరియు జగద్గిరిగుట్ట, గిరి నగర్ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం మంగళవారం ఆదర్శ నగర్ లోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు,ఈ సమావేశానికి స్థానిక మాజీ శాసన సభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలో ముఖ్యమైన రేషన్ కార్డులు, మరియు పేదలకు సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, మరియు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వృద్ధాప్య పెన్షన్ల తో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, అదేవిధంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వాన్ని మరింత బలపరచాలని తెలియజేశారు. అదేవిధంగా రాబోవు గ్రేటర్ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అన్ని డివిజన్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు బలంగా పనిచేసే వారికి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం దక్కుతుందని నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చిన మిగతా సభ్యులందరూ ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జై రామ్, కృష్ణ గౌడ్, జహంగీర్, మోటి శ్రీనివాస్ యాదవ్, ఏర్వ వెంకట రమణ, రమేష్ మంజుల్కర్, కాజా బాయ్, షాకీర్, రమణారెడ్డి, మధుసూదన్, బండారి నారాయణ, మల్లం శీను, బలరాం, తోకల శీను, వరమ్మ,శ్రావణ్, పద్మ, లావణ్య, శ్యామల అఖిల్, శ్రీకాంత్ గౌడ్, సలీం, రెహమాన్ ,చోటు, రాకేష్, అరుణ్, చింతల్ సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ఎల్లప్పుడూ కృషి**

**- కామారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క**


**- దివ్యాంగులకు జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తో కలిసి స్కూటీలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా కలం : దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ఎల్లప్పుడు కృషి చేస్తుందని పంచాయతీరాజ్ శాఖ, కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థులు, దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన 64 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు, పలు సహాయక ఉపకరణాలను అందజేశారు. లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.... దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని తెలిపారు. దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధిగా జీవించేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు, దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ... దివ్యాంగులు సమాజంలో వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ రోజు అందజేసిన ద్విచక్ర వాహనాలు, ట్రైసైకిళ్లు వారికి ఉపాధి అవకాశాలు, స్వయం ఆధారిత జీవనానికి తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ కొనసాగు తుందని పేర్కొన్నారు. ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ...దివ్యాంగుల అభివృద్ధి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత రామచంద్రన్, ఉమెన్స్ వెల్ఫేర్ స్టేట్ సెక్రెటరీ , జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ఇంటర్నేషనల్ రన్నింగ్ ఛాంపియన్ బోరంచ మధు'

**- పల్లెటూరు నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన దళిత ముద్దుబిడ్డ**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని అన్నా సాగర్ గ్రామానికి చెందిన బోరంచ మధు అనే యువకుడు అంతర్జాతీయ స్థాయి రన్నింగ్ పోటీల్లో ఛాంపియన్ గా నిలిచాడు. నేపాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ రన్నింగ్ ఛాంపియన్ పోటీల్లో మొదటి స్థానంలో మధు నిలవడం విశేషం. చిన్నప్పటి నుంచి ఆటపాటల పట్ల ఎంతో మక్కువ చూపే మధు ఒక వైపు విద్యాభ్యాసం కొనసాగిస్తూనే అంతర్జాతీయ స్థాయిలో పరుగు పందెం పోటీల్లో గెలిచి దేశానికి పేరు తేవడంతో పాటు తమ గ్రామానికి సైతం పేరు ప్రతిష్టలు తీసుకురావడంతో ఎంతో గర్వంగా ఉందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. భవిష్యత్తులో అతను మరిన్ని విజయాలు సాధించి మా గ్రామానికి, దేశానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## రైలతో ముఖాముఖీ..

**రైతుల వద్దకు వ్యవసాయ శాస్త్రవేత్తలు.**

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో "రైతు ముంగిటిలో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఖరీఫ్ / వానాకాలం సీజన్ సన్నద్ధతపై బుధవారం ఉదయం 8:30 గంటలకు కొండాపూర్ మండలం , హరిదాసు పూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడును. కార్యక్రమ అంశాలు



1. అవసరం మేరకే రసాయన ఎరువులు పురుగు మందుల వినియోగం
2. పంట మార్పిడి వలన కలిగే ఉపయోగాలు
3. మార్కెట్లో గిరాకీ ఉన్న వారి రకాలపై అవగాహన
4. సాగునీటి ఆదా చేయడంపై అవగాహన
5. సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి విచ్చేయుచున్నారని ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు తెలిపారు.

కావున మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కాగలరని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల పట్టభద్రత దినోత్సవ వేడుకలు.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 28.

రాయపోల్ మండలం రామారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం పట్టభద్రత దినోత్సవ వేడుకలను మంగళవారం ఉ



త్సాహంగా నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ ఉషిగారి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన చిన్నారులతో మమేకమై వారి ప్రతిభను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బాలమేళా వంటి కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, విద్యతో పాటు సృజనాత్మకతను పెంపొందించేందుకు మంచి అవకాశం కలుగుతుందని అన్నారు. చిన్నారులు పాటలు, ఆటలు, చిత్రలేఖనం వంటి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. గ్రామ ప్రజలు, మహిళలు చిన్నారుల ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ, పంచాయతీ కార్యదర్శి బాలయ్య, అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ఆయా రేణుక, వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.







## సామాన్య కుటుంబంలో పుట్టి ఎస్సై నుండి డీసీపి స్థాయికి ఎదిగిన రంజన్ రతన్ కుమార్....

**- 37 ఏళ్ల సర్వీసులో నిస్వార్ధంగా విధులు నిర్వహించా**

**- తాను పుట్టిన ఎల్లారెడ్డి గడ్డ మీద పదవి విరమణ సభ చేసుకోవడం అదృష్టం**

**- రిటైర్డ్ డిసిపి జొన్నలగడ్డ రంజన్ రతన్ కుమార్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా కలం : సామాన్య కుటుంబంలో పుట్టి ఎస్సై స్థాయి నుండి డీసీపీ వరకు ఎదిగిన ఎల్లారెడ్డి పట్టణవాసి జొన్నలగడ్డ రంజన్ రజత్ కుమార్ మంగళవారం తన పదవీ విరమణ కార్యక్రమాన్ని పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. 37 ఏళ్ల సర్వీసులో తనకు ఎదురైన ఎన్నో అనుభవాలను గుర్తు చేసుకొన్నారు. ప్రస్తుతం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విభాగంలో డిసిసిగా పనిచేస్తూ ఉన్నారు. ఈ నెలాఖరుతో ఆయన తన పదవి కాలం ముగియనుంది. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన రంజన్ రతన్ కుమార్ పదవిరమణ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆయన బాల్య మిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ఆయనతో ఉన్న సాన్నిత్యాన్ని వ్యక్తపరిచారు. అతను నిర్వహించిన విధుల పట్ల, తను చిన్న కుటుంబ నుండి డిసిసి స్థాయి కి ఎదిగిన వ్యక్తి అని వారు హర్షం వ్యక్తం చేశారు.

అనంతరం పదవిరమణ చేస్తున్న డిసిసి రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో పుట్టి పోలీస్ ఉద్యోగం చేయాలని గట్టి సంకల్పం తో ఉన్నత స్థాయికి ఎదిగి నా విధి నిర్వహణలో నేను నిర్వహించిన విధులు, నేను ఎదుర్కొన్న సమస్యలు, నా ఉద్యోగం నాకు స్ఫూర్తిని ఇచ్చిందని గర్వపడ్డారు. నాకు నా కుటుంబ సభ్యులు సహకరించడం వల్ల 37 సంవత్సరాల సర్వీస్ చేశానని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నా విధులను ఫ్రెండ్లీగా నిర్వహిస్తూ ఎంతో మంది విద్యార్థులకు నా వంతుగా సహాయం చేశానని తెలిపారు. దృఢ నిచ్చయం తో విధులు నిర్వహించానని, తన సర్వీస్ లో నిర్వహించిన విధులను,గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో రొడ్డ ప్రభాకర్, సంగారెడ్డీ అడిషనల్ ఎస్పీ సంజీవ రావు, డిసిపి రంజన్ రతన్ కుమార్ మిత్రులు, కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ అనుమతులు తప్పనిసరి చేయాలి

## జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతులు



**అనంతపురం, ఏప్రిల్ 29 (ప్రజాకలం) :** ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టళ్లకు తప్పనిసరిగా అనుమతులు తీసుకునేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. పర్మిషన్లు లేకుండా హాస్టళ్లను నడపనివ్వబోమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిఎం సిద్ధు హెచ్చరించారు.
జిల్లా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలు, పొరుగు జిల్లాల నుంచి వచ్చిన లక్షలాది మంది విద్యార్థులు ప్రైవేటు స్కూల్స్, కాలేజీల హాస్టళ్లలో ఉంటూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. అయితే, అనేక హాస్టళ్లలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ, కనీస సౌకర్యాలు కల్పించకపోవడం ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు ఉన్న విధానాలు ప్రైవేటు హాస్టళ్లకు లేకపోవడం వల్ల అవినీతి, నిర్లక్ష్యం పెరుగుతోందని విమర్శించారు. చీకటి గదులు, సరైన ఆహారం లేకపోవడం వంటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నప్పటికీ, తగిన సదుపాయాలు కల్పించకపోవడం పట్ల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో పాఠశాల, కళాశాల హాస్టళ్లకు అనుమతులు, మార్గదర్శకాలు తక్షణమే రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.
ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఇన్‌చార్జి డీఈఓ శ్రీనివాసులు, జిల్లా వృత్తి విద్యాధికారి గురువయ్యను కలిసి సిఎం సిద్ధు వినతిపత్రాలు అందజేశారు. ఈ డిమాండ్ న్యాయసమ్మతమని, ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.





## భవన నిర్మాణ కార్మికుడికి అండగా బికేఆర్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన శివప్రసాద్ కు బి కే ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. వివరాల్లోకెళ్తే... అమలాపురం ప్రాంతానికి చెందిన యు.శివరామ ప్రసాద్ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగి గాయాల పాలయ్యారు. తాపి మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగించే శివప్రసాద్ కు బికేఆర్ ఫౌండేషన్ అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తుంది. గాయాల పాలైన శివప్రసాద్ కు సీఎంఆర్ హాస్పిటల్ లో తన బికేఆర్ ఫౌండేషన్ ద్వారా వైద్య చికిత్సలు అందించడం జరుగుతుంది. బికేఆర్ టీం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాధుయాదవ్ మిత్రబృందం వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకోవడం జరిగింది వారిని అధైర్య పడవద్దని మీకు బికేఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు.



## బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

### - డిప్యూటీ సీఎం భట్టికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు వినతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా కలం : గత వర్షాకాలంలో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాలకు లింగంపేట మండలం లింగంపల్లి కుర్దు, ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల బ్రిడ్జిలు భారీ వరదల దాటికి కొట్టుకుపోయాయి. అప్పట్లో వీటిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.
తాజాగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లుభట్టి విక్రమార్కను కలిసి సదరు బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయాలని ఆయన డిప్యూటీ సీఎం ను కోరారు. ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క త్వరలోనే బ్రిడ్జుల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు పెండింగ్ బిల్లులు కూడా విడుదల చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు డిప్యూటీ సీఎం దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లారు.

## గడప గడపకు భారతీయ జనతా పార్టీ



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సేల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి గడపగడపకు బిజెపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో బతుకమ్మ బండలో 9వ రోజు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బిజెపి స్టేట్ మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి చేపట్టిన సంకల్ప యాత్ర లోభాగంగా బీజేపీ జండాను ఆవిష్కరించి సంకల్ప యాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గడప గడపకు బిజెపి కార్యక్రమంలో' భాగంగా ప్రతి ఇంటినీ సందర్శించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజల ఆశీస్సులు, మోదీ పాలనపై వారి నమ్మకం అద్భుతంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పి.శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ, శివానంద్, శారద, రమాదేవి, శ్రీధర్, మహేష్, సాకేత్, లక్ష్మణ్, శ్రీనివాస్, నవీన్, బాలకృష్ణ, వేణు, చందు, నగేష్ గురుస్వామి, జగదీష్ గురుస్వామి, భాస్కర్, చిన్న మురళి, మహేందర్ రెడ్డి, రావుల పృథ్వి, కోకాకోలా శ్రీనివాస్, భరత్ కుమార్, పాలవలస రవి, చరణ్, రామారావు, వెంకటేష్, కార్తీక్, సిద్ధిరాములు, నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# 'బోనమెత్తిన పోల్కంపేట్'

### - ప్రారంభమైన పెద్దమ్మ తల్లి, పెద్దిరాజుల ఆలయ శిఖర, ధ్వజ ప్రతిష్టాపన మహోత్సవాలు
### - ఈనెల 28 నుండి మే 2 వరకు కొనసాగుతున్న ఉత్సవాలు
### - మంగళవారం పోచమ్మ తల్లికి బోనాలు తీసిన గ్రామస్తులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని లింగంపేట మండలం పోల్కంపేట గ్రామంలో ఈనెల 28 నుండి మే 2 వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి, పెద్దిరాజుల ఆలయ శిఖర, ధ్వజ ప్రతిష్టాపన మహోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన పోచమ్మ బోనాల పండుగ కార్యక్రమం చూపరులను విపరీతంగా ఆకట్టుకుంది. నూతన వస్త్రాలు ధరించిన మహిళలు ఇంటికొక బోనం చొప్పున తలపై పెట్టుకుని గ్రామ శివారులో ఉన్న అమ్మవారి ఆలయం వరకు డప్పు చప్పుళ్లు, శివసత్తులు నృత్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ఆలయం చుట్టూ ఐదు మార్లు ప్రదక్షిణలు నిర్వహించి, బోనాలు దించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయడంతో పాటు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు గ్రామ పురవీధుల గుండా అమ్మవారి ఊరేగింపు, గణపతి పూజ భూతోచాటనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎంపీడీవో తాహెరా బేగం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ నివాసి అరికెల కిష్టయ్య కు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో తాహెరా బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు అరికెల కిష్టయ్య మాట్లాడుతూ... సుమారు గత 30 సంవత్సరాలుగా పూరి గుడిసెలోనే నివాసం ఉండేవారమని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్మోహన్ రావుల పుణ్యమా అని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయిందన్నారు. మంజూరైన ఇంటిని స్థానిక నాయకుల సహకారంతో నిర్మించుకొని గృహప్రవేశం చేయడం ఆనందంగా ఉందన్నారు. తన సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రకాష్, గ్రామ సర్పంచ్ మంజుల సాయిలు, ఉప సర్పంచ్ సాయిరాం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుమ సాయిబాబా, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ సంతోష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమొల్ల సాయిబాబా, యూత్ టౌన్ అధ్యక్షులు సిద్దు, తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలి


### - ఎల్లారెడ్డి ఎక్సైజ్ సిఐ షాకీర్ అహ్మద్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా కలం : ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎక్సైజ్ సిఐ షాకీర్ అహ్మద్ అన్నారు. మండలంలోని కళ్యాణి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు డ్రగ్స్ నివారణ, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ ప్రభావాలపై అవగాహనని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముఖ్యంగా యువకులు డ్రగ్స్ కు బానిసై, ఎంతో విలువైన తమ జీవితాలను చిద్రం చేసుకోవద్దని ఆయన సూచించారు. మత్తు పదార్థాలైన కల్లు, గంజాయి, మద్యం, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారితో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని పేర్కొంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చూడ నవ్య, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## అల్మాజీపూర్ కు విచ్చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

### - మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నేతలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని ఆల్మాజిపూర్ గ్రామానికి ఓ శుభకార్యం నిమిత్తం వచ్చిన ఇటీవలే కాంగ్రెస్ను వీడి బిఆర్ఎస్ లో చేరిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డికి స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అల్మాజిపూర్ కు చెందిన సుభాష్ రెడ్డి కి జీవన్ రెడ్డి సమీప బంధువులు అవుతారు. సుభాష్ రెడ్డి ఇంటిలో మంగళవారం జరిగిన ఓ విందు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆయన వెంట స్థానిక మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్, పార్టీ నాయకులు ఆదిమూలం సతీష్ కుమార్, జలంధర్ రెడ్డి, ఏగుల నర్సింహులు, సర్పంచ్ గంగారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## వెల్లుట్ల పేటలో వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం....

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించినట్లు ఆ గ్రామ సర్పంచ్ కొయ్యల వినోద రాజా గౌడ్ తెలిపారు. రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్స వాలలో భాగంగా పుణ్యవచన కార్యక్ర మం సైతం నిర్వహించారు. అనంతరం గ్రామ మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకొని అమ్మవారి ఆలయం వరకు డప్పు చప్పుల్ల, శివసత్తుల నృత్యాల మధ్య ర్యాలీగా వెళ్లారు. అమ్మవారి ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. దీంతో గ్రామంలో ఎటు చూసినా ఆధ్యాత్మిక పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద గౌడు రాజా గౌడ్, గౌడ సంఘం నేతలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



పార్సీ అంజుమన్ సభ్యులకు

# ప్రత్యేక హెల్త్‌కేర్ ప్యాకేజీలు

మెడికవర్‌లో బ్లూ ప్లానెట్ ఆడిటోరియం ప్రారంభం



హైదరాబాద్, ఏప్రిల్ 28 (ప్రజాకలం) :

పార్సీ అంజుమన్ సభ్యుల ఆరోగ్య భద్రత కోసం మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ప్రత్యేక హెల్త్‌కేర్ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా ఆధునిక వైద్య అవగాహన, కమ్యూనిటీ కార్యక్రమాల కోసం నిర్మించిన 'బ్లూ ప్లానెట్ ఆడిటోరియం'ను సీనియర్ ట్రస్టీ జహంగీర్ బిస్నే ఘనంగా ప్రారంభించారు. పార్సీ అంజుమన్ ఆఫ్ సికింద్రాబాద్ అండ్ హైదరాబాద్ సభ్యులు, వారి కుటుంబాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'మెడికవర్ ఫ్యామిలీ హెల్త్ కార్డ్'ను ఈ సందర్భంగా అందజేశారు. ముఖ్య అతిథి జహంగీర్ బిస్నే మాట్లాడుతూ, పార్సీ అంజుమన్ సభ్యులకు మెడికవర్ అందిస్తున్న ప్రత్యేక హెల్త్‌కేర్ ప్యాకేజీలు, ప్రివెంటివ్ చెకప్‌లు, వైద్య రాయితీలు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. బ్లూ ప్లానెట్ ఆడిటోరియం ఏర్పాటు ఆరోగ్య అవగాహనకు దోహదపడుతుందని, ఇది సమాజానికి విలువైన కానుకగా నిలుస్తుందని అన్నారు. ఈ హెల్త్ కార్డ్ ద్వారా సభ్యులకు అవుట్‌పేషెంట్ కన్సల్టేషన్స్‌పై డిస్కౌంట్లు, వార్షిక పూర్తి శరీర పరీక్షలు, డయాగ్నస్టిక్ సేవలపై రాయితీలు, ప్రాధాన్య అపాయింట్‌మెంట్ సదుపాయం, అత్యవసర సేవల్లో ప్రత్యేక సహాయం, ఇన్‌పేషెంట్ సేవలపై ప్రయోజనాలు అందుబాటులోకి రానున్నాయి. మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ సెంటర్ హెడ్ కృష్ణవేణి మాట్లాడుతూ, "కేవలం చికిత్స కాకుండా ప్రతి కమ్యూనిటీకి దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పించడమే మా లక్ష్యం. పార్సీ అంజుమన్‌తో భాగస్వామ్యం ద్వారా కుటుంబ ఆరోగ్య సంరక్షణను మరింత సులభతరం చేస్తున్నాం. బ్లూ ప్లానెట్ ఆడిటోరియం ద్వారా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరింత విస్తరించనున్నాయి," అన్నారు. కార్యక్రమంలో పార్సీ అంజుమన్ ప్రతినిధులు, కమ్యూనిటీ సభ్యులు, మెడికవర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. మెడికవర్ సమాజ ఆరోగ్యంపై చూపుతున్న కట్టుబాటును వారు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ కి సేవాదళ్ వెన్నెముక లాంటిది.

- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

- నాంపల్లి లో జరిగిన కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణా శిబిరం లో

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా కలం):

కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో "సమర్థ శిక్షణ శిబిరం" ఘనంగా నిర్వహించారు. పార్టీ క్రమశిక్షణను కాపాడుతూ, ప్రజా సేవే లక్ష్యంగా కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ విధివిధానాలు, క్రమశిక్షణ మరియు సేవా దృక్పథంపై ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు పార్టీ సంస్థాగత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ శిక్షణా శిబిరం లో చర్చించడం సంతోషకరం అన్నారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నెముక వంటిదని, కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.


క్షేత్రస్థాయిలో నాయకత్వ లక్షణాలను ఎలా పెంపొందించుకోవాలనే అంశంపై ఈ శిబిరం లో వక్తలు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులతో పాటు, పలువురు సీనియర్ నాయకులు మరియు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వందలాది మంది సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బోడుప్పల్లో అంగరంగ వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపి ఈటల రాజెందర్,ఎమ్మెల్యే మల్లారెడ్డి

భక్తి పారవశంతో నిండిపోయిన రా చెరువు పరిసర ప్రాంత కాలనీలు



మేడిపల్లి ఎప్రిల్ 28(ప్రజాకలం న్యూస్)

బోడుప్పల్లో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఆలయ నిర్మాణ కమిటీ ఆహ్వానం మేరకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,స్థానిక ఎమ్మెల్యే సిహెచ్.మల్లారెడ్డి జయంతి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయం ఆలయ నిర్మాణం కోసం స్థల దాత మాజీ కార్పొరేటర్ పొద్దుటూరి శోభారాణి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో గుడి నిర్మించే స్థలంలో వాసవి శ్రీశ్రీ విఠల శర్మ వారి శిష్య బృందంచే హోమం,వాసవి మాత శివుడికి అభిషేకం కన్నుల పండుగలా జరిగింది. వందమంది మహిళలచే కుంకుమ పూజ,102 మంది కన్య బాలికలకు పూజా కార్యక్రమం కోసం శోభారాణి వెంకటేష్ గుప్తా 130 మంది అమ్మాయిలకు నూతన వస్త్రాలు,కానుకలు అందజేశారు. డాన్స్ టీచర్ లక్ష్మి సతీష్ ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమం అత్యంత శోభయమానంగా నాట్య ప్రదర్శన చేసి భక్తులను అలరింప చేశారు. మేడ్చెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ అజయ్ కుమార్ వారి సంతోషం సందేశం ద్వారా పంపించారు. మాజీ జడ్పీటీసీ బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు స్థానిక మాజీ కార్పొరేటర్లు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత,ఐవిఎఫ్ ఇండియా వర్కింగ్ ప్రసిడెంట్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆర్యవైశ్య సంఘం పెద్దలు,వైశ్య కార్పొరేషన్ పెద్దలు జయంతి ఉత్సవాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గుడి నిర్మాణం గురించి తెలుసుకొని శోభారాణి వెంకటేష్ గుప్తా దంపతులకు శుభాకాంక్షలు తెలియు చేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది అన్న ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు ఎస్ఎస్ఎస్ గార్డెన్ నుండి వందలాది భక్తులు వాసవిమాత భారీ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభారాణి వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ మా పిలుపు మేరకు ఆలయ నిర్మాణ కమిటీ ఆహ్వానాన్ని పురస్కరించుకొని జయంతి ఉత్సవాలు,హోమం,వివిధ పూజా కార్యక్రమాలు దిగ్విజయం చేసిన ప్రతీ ఒక్కరికి,వివిధ కాలనీ ప్రజల కు,వైశ్య సంఘం పెద్దలకు, వాసవి క్లబ్ మెంబెర్స్ కి బోడుప్పల్ లోని నాయకుల కు,మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆలయ నిర్మాణ కమిటీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.








Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com